ప్రజాశక్తి

శనివారం 17 జూన్ 2023 12 పేజీలు



తిరుపతి చిత్తూరు

# పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

## ముగిసిన చంద్రబాబు పర్యటన



**ప్రజాశక్తి - కుప్పం**

మూడు రోజుల పాటు కుప్పం నియోజకవర్గంలో సాగిన టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడి పర్యటన శుక్రవారంతో ముగిసింది. మూడు రోజుల పాటు రోడ్డుషోలు, బహిరంగసభలు, అర్జీల స్వీకరణ, పార్టీశ్రేణులకు దిశానిర్దేశం, పార్టీలోకి చేరికలతో బిజీబిజీగా గడిపారు. శుక్రవారం ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో అర్జీలను స్వీకరించారు. రాబోయేది టిడిపినేనని ప్రజలకు భరోసా ఇస్తూ ముందుకు సాగారు. మధ్యాహ్నం బిసిఎన్ కన్వెన్షన్ హాలులో రామకుప్పం, శాంతిపురం మండలాల కార్యకర్తలు, నాయకులతో నిర్మాణ విషయాలపై దిశానిర్దేశం చేస్తూ పూర్తిగా అంతర్గతంగా జరిగింది. గుడిపల్లి మండలంలో ముఖ్య నాయకులకు హెచ్చరికలు చేసినట్లు సమాచారం. కొంతమంది వ్యక్తిగత విషయాలు చూసుకుంటూ పార్టీలో చెలామణి అవుతున్నారని, అలాంటివారి పట్ల అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పార్టీలో పనిచేయకపోతే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇదే మొదటి, చివరిసారని తీవ్రంగానే మందలించినట్లు సమాచారం. 2 లో




గోవిందరాజులస్వామి గుడి సమీపంలో...

## భారీ అగ్ని ప్రమాదం

బెంబేలెత్తిన భక్తులు, వ్యాపారులు

## పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు దశాబ్దాలుగా ప్రజలు తనను ఆదరించారని, రాష్ట్రాన్ని గాడిన పెట్టి వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆదాయం ఎందుకు పడిపోయిందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణాకు, ఏపీకి మధ్య ఆదాయాల్లో వ్యత్యాసం 40వేల కోట్లు ఉందన్నారు. టిడిపి ఉండి ఉంటే ఈ నష్టం ఉండేది కాదన్నారు. 2014 తరువాత ఐదేళ్లలోనే ఎంతో అభివద్ది చేశామని, మధ్యలో ఓటమిలేకుండా తెలుగు దేశం గెలిచి ఉంటే రాష్ట్రం ఎక్కడ ఉండేదో ఊహించండి అని చెప్పారు. రాష్ట్ర అభివద్ది ధ్యాసలో పడి పార్టీకి ప్రాధాన్యం ఇవ్వకపోవడం అనేది వాస్తవమేనని... దీని వల్ల కూడా నష్టం జరిగిందని చంద్రబాబు చెప్పారు. పవన్ కళ్యాణ పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు తీవ్ర అభ్యంతరకరం అనిఅన్నారు. నిత్యం బూతులు తిట్టడం, ఎదురు దాడి చేయడమే వైసీపీ నేతలు, మంత్రులు పనిగా పెట్టుకున్నారని మీడియాతో చిట్ చాట్ లో చంద్రబాబు నాయుడు అభిప్రాయ పడ్డారు.

**టిడిపి వీరాభిమాని కుటుంబాన్ని పరామర్శించిన చంద్రబాబు**

కుప్పం మండలం బాబు నగర్ కు చెందిన దళిత నాయకుడు కదిరిప్ప అనే తెలుగుదేశం వీరాభిమాని శుక్రవారం ఉదయం గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబాన్ని నారా చంద్రబాబు పరామర్శించి వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

### అంత్యక్రియలకు వెళ్లి...విద్యుత్ షాక్‌తో...

## ముగ్గురు దుర్మరణం

**ప్రజాశక్తి - కుప్పం**

దూరపు బంధువు చనిపోయిందని తెలిసి అంత్యక్రియలకు వెళ్లి, పాడె మోస్తున్న సందర్భంలో విద్యుత్ షాక్‌కు గురై ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన చిత్తూరు జిల్లా కుప్పం మండలం తంబిగానిపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.

తంబిగానిపల్లి ఎస్‌టి కాలనీకి చెందిన రాణెమ్మ (70) వయస్సుమీద పడి అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందింది. ఆమె మృతిచెందిందని తెలియడంతో గ్రామస్తులంతా అంత్యక్రియలకు హాజరయ్యారు. కొంచెం దూరం బంధుత్వం ఉన్న రవీంద్ర (37), మునెప్ప (42), తిరుపతి రావు (36)లు పాడె మోశారు. స్మశానానికి వెళ్లే మార్గంలో విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతుండడంతో ఇనుపరాడ్లతో తయారు చేసిన రెడీమేడ్ పాడె ఫ్రేమ్ తగిలి షాక్‌కు గురై అపస్మారక స్థితిలో పడిపోయారు. స్థానికులు వెంటనే కుప్పం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా, అప్పటికే ముగ్గురూ మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. రవీంద్రకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మునెప్పకు భార్య, ఒక కొడుకు. విద్యుత్ తీగలు నేలకు అందేలా ఉండటం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు వాపోయారు. ఈ ఘటనలో తంబిగానిపల్లిలో విషాదఛాయలు అలముకున్నాయి. నియోజకవర్గ పర్యటన ముగించుకుని వెళుతున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు విషయం తెలుసుకుని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విద్యుత్ షాక్‌తో మృతిచెందిన ముగ్గురు యువకులు

గుడి పరిసరాల్లో నిలిచిపోయిన ట్రాఫిక్

### గోవిందరాజులస్వామి గుడి సమీపంలో...

# లావణ్య ఫొటోఫ్రేమ్స్ దుకాణం దగ్ధం

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

తిరుపతి నగరంలో ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానిక గోవిందరాజు స్వామి గుడి సమీపంలో ఉన్న లావణ్య ఫ్రేమ్స్ వర్క్స్ దుకాణం శుక్రవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమయ్యింది. భారీగా మంటలు ఎగిసిపడడంతో పక్కనే ఉన్న భక్తులు, ఆలయ వీధిలోని దుకాణదారులు బెంబేలెత్తి పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది దాదాపు ఏడు గంటలపాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. ఉదయం సమయం కావడంతో ట్రాఫిక్ భారీస్థాయిలో ఉంది. దీంతో నాలుగు వీధుల్లోనూ ఎటువంటి వాహనాలూ వెళ్లకుండా పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించారు. పరిసర ప్రాంతాల్లోని షాపులన్నీ మూసివేయడంతో పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో దాదాపు కోటిపైనే ఆస్తినష్టం వాటిలినట్లు అంచనా.

తిరుపతి గోవిందరాజుస్వామి ఆలయం వద్ద ఉత్తర మాఢవీదిలో ప్రముఖ ఫోటో లామినేషన్ షాపు, అందరికి సుపరిచితమైన లావణ్య ఫోటో ఫ్రేమ్ ఉంది. శంకర్ నాయుడు సుమారు 30 సంవత్సరాలుగా ఈ షాపును అక్కడే నిర్వహిస్తున్నాడు. తిరుపతికి వచ్చే ప్రముఖులు, వివిఐపిలకు శ్రీవారి చిత్రపటాలు, పద్మావతి అమ్మవారి ఫోటోలు తదితర వాటివి ఈ షాపు నుంచే ఎక్కువగా కొనుగోలు చేస్తూ విఐపిలకు ఇస్తుంటారు. ఫోటో ఫ్రేమ్ తయారీలలో లావణ్య ఫ్రేమ్‌ది అందెవేసిన చేయి. రోజులాగే ఉదయం 8 గంటలకు సిబ్బంది షాపును తెరిచారు. సుమారు 10 గంటల ప్రాంతంలో ఒకసారిగా షాపులో మంటలు రేగాయి. దీంతో అందులో ఉన్న వారంతా బయటకు పరుగులు తీశారు. నిమిషాల వ్యవధిలోనే షాపు మొత్తం మంటలు వ్యాపించాయి. స్థానికులు అగ్నినమాపకశాఖకు సమాచారం ఇవ్వడంతో ఫైర్‌ఇంజన్‌తో సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు పూనుకున్నారు. గంటపైగా శ్రమించిన మంటలు అధికమవడంతో తిరుపతిలో ఉన్న రెండు ఫైర్ ఇంజన్లతో పాటు, తిరుమలలో ఉన్న మరో ఫైర్ ఇంజన్‌ను సైతం పిలిపించారు. సుమారు 7 గంటలకు పైగా శ్రమించి, సాయంత్రం 5 గంటల ప్రాంతంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అదుపు చేశారు. మంటల పొగ దావనంలా వ్యాపించడంతో జి.కార్‌స్ట్రీట్, గోవిందరాజుస్వామి ఆలయ మాఢవీధులు నల్లగా మారి, చీకటి మయం అయ్యింది. విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బారీ అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశం రద్దీప్రాంతం, పైగా యాత్రాస్థలం, గాంధీరోడ్డుకు, రైల్వేస్టేషన్‌కు వెళ్లేందుకు ఉన్న ప్రదాన రహదారి కావడంతో వాహనాలు అటుగా అధికంగా వస్తుంటాయి. దీన్ని గమనించిన పోలీసులు తిరుపతి మున్సిపల్ కార్యాలయం నుంచే బారీ వాహనాలను ఆ పక్కకు వెళ్లనీయకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. మంటల విషయం తెలుసుకున్న తిరుపతి ఎంఎల్ఏ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఈవో దర్మారెడ్డి, జేఈవో వీరబ్రహ్మం అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు సిబ్బందిని పురమాయించారు. ఈ ప్రమాదంలో ఎవ్వరికి ఎలాంటి ప్రాణహానీ జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిప్రమాదంలో కోటి రూపాయల వరకు ఆస్థి నష్టం జరిగి ఉండవచ్చని అగ్నిమాపకశాఖ ప్రాథమికంగా అంచన వేసింది. విద్యుత్ షార్ట్‌షర్క్యూట్ కారణంగానే మంటలు వ్యాపించి ఉంటాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దీన్నిపై దర్యాప్తు చేపట్టారు.

**ఫొటోగ్రాఫర్‌కు గాయాలు**

లావణ్య ఫోటోఫ్రేమ్ షాపులో జరిగిన భారీ అగ్నిప్రమాదాన్ని చిత్రీకరించేందుకు వెళ్లిన ఓ ప్రముఖ దినపత్రికకు చెందిన ఫోటో గ్రాఫర్, విధి నిర్వహణలో ఉండగా పక్కనే ఉన్న పందిరి కూలిపోవడంతో అతనిపై పడి, ముఖంపై గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు వెంటనే అతన్ని కాపాడి, ప్రథమచికిత్స అందించారు.

**తిరుపతి నగరపాలక సంస్థ తోడ్పాటు**

అగ్నికీలలు మిగతా ప్రాంతాలకు వ్యాపించకుండా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నీళ్ల ట్యాంకర్లను సమకూర్చినట్లు కార్పొరేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. దాదాపు 30 ట్యాంకర్లను అందించినట్లు చెప్పారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, తిరుపతి మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ సంఘటనా స్థలానికి విచ్చేసి పరిశీలించారు.

**మంటలపై పలు పుకార్లు**

తొలుత తిరుపతి గోవిందరాజస్వామి రథం అగ్నికి ఆహుతయ్యిందని పుకార్లు షికార్లు చేశాయి. గంగమ్మ జాతర సందర్భంగా ఆగమశాస్త్రానికి విరుద్ధంగా పనులు చేయడం వల్లనే ప్రమాదానికి కారణమని టిడిపి మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ విమర్శించారు. నగరం మొత్తం శాంతి హోమాలు చేయాలని ఆమె డిమాండ్ చేయడం గమనార్హం.

ఘటనా స్థలంలో ఈవో ఎవి ధర్మారెడ్డి, ఎంఎల్ఎ భూమన కరుణాకరరెడ్డి

వేధింపులు తాళలేక తనువు చాలించిన తల్లి

## అయ్యో... ఎంత పని చేశావమ్మా..!

### ఇద్దరు బిడ్డలను చంపి తల్లి ఆత్మహత్య
### ఈదులగుంటలో దారుణం

**ప్రజాశక్తి -తొట్టంబేడు**

వారి కులాలు వేరు. ఊర్లు వేరు. మనసులు కలిశాయి. ఎన్నో ఆశలతో పెళ్లి చేసుకున్నారు. అందుకు జ్ఞాపకంగా ఇద్దరు చిన్నారులు జన్మించారు. పేద కుటుంబం అయినా ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. అలాంటి కుటుంబంలో భర్త వివాహేతర సంబంధం చిచ్చు రేపింది. ఇదే ఓ తల్లి, ఇద్దరు పిల్లల ప్రాణాలు బలిగొంది. ఈ విషాదకర సంఘటన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణ శివారులో తొట్టంబేడు మండల పరిధిలో గల ఈదులగుంట కాలనీలో శుక్రవారం వేకువ జామున జరిగింది. స్థానికుల కథనం మేరకు ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సత్యసాయి జిల్లా కొత్తచెరువుకు చెందిన రామాంజులు కుమార్తె శివమ్మ అలియాస్ శివలక్ష్మి(24) బతుకు దెరువు కోసం తిరుపతికి వచ్చింది. శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల ఈదులగుంటలో నివాసం ఉన్న బుజ్జయ్య కుమారుడు శివయ్య ఆటో నడుపుతూ జీవనం చేస్తుంటాడు. శివయ్య సోదరిని రేణిగుంటలో ఓ వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. ఇదిలా ఉండగా బతుకుదెరువు కోసం తిరుపతికి వచ్చిన శివమ్మకు ఆటో డ్రైవరు శివయ్యతో ఐదేళ్ల కిందట తిరుపతిలో జరిగిన ఓ పెళ్లి వేడుకలో పరిచయం అయింది. ఈ పరిచయం ప్రేమగా మారింది. ఇలా వీరద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. శివమ్మ గిరిజన కులానికి చెందినది కాగా... శివయ్య దాసరి కులానికి చెందిన వాడు. వీరిద్దరూ ఈదులగుంటలో నివాసం ఉంటున్నారు. ఈ దంపతులకు రోహిత్ (3), దేవాన్ష్ (10నెలలు) అనే ఇద్దరు సంతానం. శివయ్య ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడు. శివమ్మ కూడా కుటుంబ పోషణకు తనవంతు సహకారం అందించేంది. ఈ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. అయితే ఇటీవల కాలంలో ఈ దంపతుల మధ్య వివాహేతర సంబంధం అనే అనుమానం ఎక్కువైంది. ఈ కారణంగానే శివమ్మ అలిగి పుట్టింటికి వెళ్లింది. పంచాయితీ కూడా జరిగింది. తన వద్దకు రాక పోతే శివమ్మ చెల్లెల్ని పెళ్లి చేసుకుంటానని శివయ్య బెదిరించాడు. పంచాయితీ తరువాత శివమ్మ ఇటీవలనే తన భర్త శివయ్య దగ్గరకు మళ్లీ వచ్చింది. గురువారం రాత్రి భార్యాభర్తల మధ్య వివాహేతర సంబంధం గురించి వాగ్వాదం జరిగింది. వివాహేతర సంబంధం గురించి భర్త శివయ్యను శివమ్మ నిలదీసింది. ఆగ్రహానికి గురైన శివయ్య శివమ్మను చితకబాదాడు. దీంతో వివాదం మరింత పెరిగింది. శుక్రవారం ఉదయం మళ్లీ వివాదం జరిగింది. ఆ తరువాత శివయ్య మందు కోసం బయటకు వచ్చాడు. ఈ సమయంలో శివమ్మ తన ఇద్దరు పిల్లలు రోహిత్, దేవాన్ష్ ను ఉరి వేసి చంపింది. ఆ తరువాత తాను కూడా ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కొద్ది సేపటి తరువాత చుట్టు పక్కల వారు గమనించి చూడగా శివమ్మ, ఆమె పిల్లలు రోహిత్, దేవాన్ష్ విగతజీవులై కనిపించారు. ఈ విషయం భర్త శివయ్యకు చెప్పారు. వీరిని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లి పరీక్షించగా అప్పటికే మతి చెందినట్లు వైద్యులు ధవీకరించారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి డీయస్పీ భీమారావు, శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ మల్లిఖార్జున, ఎస్ ఐ మహేష్ బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. శివమ్మ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. శివయ్యను అదుపులోకి తీసుకున్నారు. మతి చెందిన వారిని పోస్టు మార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన ఈదులగుంట ప్రాంతంలో విషాదం నింపింది.

విగత జీవులుగా ఇద్దరు బిడ్డలు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం

**వీధుల్లోనే విచ్చలవిడిగా మద్యంప్రియుల ఆగడాలు - పట్టించుకోని ఎక్సైజ్, పోలీసు అధికారులు**

**ప్రజాశక్తి-వెంకటగిరి:** వెంకటగిరి పట్టణ నడిబొడ్డున ఓ మద్యం దుకాణం ఉన్న వీధిలోనే రోడ్డుపైనే మద్యం ప్రియులు మద్యం తాగుతూ విచ్చలవిడిగి మద్యం సీసాలు పడేస్తూ స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు రోడ్డుపైనే మద్యం తాగుతుండటంతో ముఖ్యంగా మహిళలు అయితే ఆ మార్గంలో వెళ్లలేని పరిస్థితి. విషయం పోలీసులకు, ఎక్సైజ్ పోలీసులకు తెలిసినా పట్టించుకోకపోవడం దారుణం. బహిరంగ మద్యపానం నేరం అంటూ తెలియజేస్తున్న అధికారులు ఏకంగా వీధుల్లోనే కూర్చొని మద్యం సేవిస్తున్నా.. ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కాశీపేటలోని మద్యం దుకాణం వద్ద నిబంధనలు పాటించకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతూనే ఉంటున్నారు. రాత్రుల్లో అయితే ఎక్కువశాతం మద్యం సేవిస్తూ సీసాలను పగులగొడుతూ ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. సమీపంలోనే వినాయకుని గుడి ఉన్నా ఆ గది ఎమ్మెల్యే అనుచరుడిది కావడంతో అనుమతి లభించింది. ఈ వీధిలో ఆసుపత్రి, ల్యాబ్ ఉండటంతో నిత్యం రోగులు, ప్రజల సందడి ఎక్కువగా ఉంటుంది. మద్యం మత్తులో రోడ్డుపైనే కూర్చొని ఉండిపోతున్నారు. రోడ్డుకడ్డంగా లేకుండా దూరం పొమ్మన్నా సామాన్య ప్రజలపై తిరగబడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు చిత్తూరు రూరల్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. వివరాలు.. శుక్రవారం మండలంలో విస్తతంగా అక్రమ మద్యంపై దాడులు చేపట్టగా జయంతి గ్రామానికి చెందిన సురేష్ వద్ద అదేవిధంగా నలగంపల్లి గ్రామానికి చెందిన అనిల్ వద్ద కర్ణాటక అక్రమ మద్యం కలిగి ఉండటంతో వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించినట్టు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై మోహన్ బాబు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, సుబ్రహ్మణ్యం గౌడు, కానిస్టేబుల్ కిరణ్ మోహన్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సుమోటోగా ఓటర్లను తొలగించరాదు

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

రానున్న సార్వత్రిక ఎన్నికల దష్ట్యా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అమరావతి నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులపై, పెండింగ్ ఎన్నికల అంశాలు, నూతన ఓటర్ల నమోదు, గూడు లేని హెూం లెస్ ఓటర్లను, వల్నరబుల్ కమ్యూనిటీ ఓటర్ల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల లో అనుసరించాల్సిన విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నుండి జేసీ డి కే బాలాజీ, కలెక్టరేట్ నుండి డిఆర్ఓ సంబంధిత ఈ ఆర్ ఓ లు హాజరయ్యారు. ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ సుమోటో గా ఓటర్లను తొలగించ రాదని, నోటీస్ ఇచ్చిన తర్వాత సరిచూసుకుని మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలని, నూతన ఓటర్ల నమోదు, గూడు లేని హెూం లెస్ ఓటర్లను, వల్నరబుల్ కమ్యూనిటీ ఓటర్ల నమోదు జరగాలని సూచించారు. బిఎల్ఓ లు గహ సందర్శన చేసి జెండర్, ఈపి నిష్పత్తి వివరాలు సక్రమంగా సేకరణ జరగాలని ఈఆర్ఓ లు పర్యవేక్షించాలని అన్నారు. ఓటర్ల చేరికలు 4 శాతం అంతకన్నా ఎక్కువ ఉంటే వాటిని, ఓటరు జాబితా నుండి తొలగింపు వంటివి 2 శాతం అంతకంటే ఎక్కువ ఉంటే జాగ్రత్తగా ఈ ఆర్ ఓ లు పరిశీలించాలని అన్నారు. నోటీస్ సంబంధిత ఓటరుకు ముందు పంపకుండా ఎంక్వైరీ చేపట్టరాదని సూచించారు. ఒకే ఇంటి నంబర్ మీద అడ్రస్ లో 10 మంది కన్నా ఎక్కువ ఓటర్లు నమోదు ఉంటే గహ సందర్శనలో వెరిఫై చేయాలని అన్నారు. లింగ నిష్పత్తి 1020 మించి ఉన్న వాటిని జాగ్రత్తగా పరిశీలించాలని ఈ ఆర్ ఓ లు జాగ్రత్తగా పర్యవేక్షించాలని తెలిపారు. పెండింగ్ క్లైమ్స్, అబ్జెక్షన్స్ పై దష్టి సారించి పరిష్కరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈఆర్ఓ లు కనక నరసారెడ్డి, శ్రీనివాసులు, కిరణ్ కుమార్, రామారావు, ఏఈఆర్ఓ లు పాల్గొన్నారు.


శుభాకాంక్షలు

పలమనేరు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు

మరియు ప్రజలకు శ్రేయోభిలాషులకు

శుభాకాంక్షలు

మీ

ప్రజాశక్తి అభిమాని

పలమనేరు


## స్పందన అర్జీలకు తక్షణ పరిష్కారం

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** ప్రజలకు అందు బాటులో ఉండి ఎప్పటికప్పుడు స్పందనలో వచ్చిన సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని తహశీల్దారు పరమేశ్వరస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పుత్తూరు తహశీల్దారు కార్యాలయంలో సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ విధులకు సక్రమంగా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో డీటీ, వీఆర్వోలు, పాల్గొన్నారు.

## విద్యార్థులను కళాశాలలో చేర్పించాలి

**ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తగా ప్రారంభించిన బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు రమణయ్య కోరారు. శుక్రవారం ఆయన ఉపాధ్యాయులతో కలిసి బుచ్చినాయుడు కండ్రిగకు చెందిన ఈబీసీ కాలనీ, అరుంధతి కాలనీ, దాస్ కాలనీ, నీర్పాకోట గ్రామాలలో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ బాబు, మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేటమ్మ అమ్మవారికి వెండి కిరీటం

**ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ:** మండలంలోని పెద్దపాలవేడు గ్రామంలో కొలువైన పాలేటమ్మ దేవతకు వెండి కిరీటాన్ని అలంకరణ చేయడంతో గ్రామంలో సందడి నెలకొంది. గ్రామానికి చెందిన పింగాణీ రామస్వామిరెడ్డి, సుశీలమ్మ కుటుంబం సుమారు రూ.1.5 లక్షల వ్యయంతో కిరీటాన్ని తయారు చేయించి అమ్మవారికి శుక్రవారం అందించి పూజలు నిర్వహించారు. వెంకటకష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, కాశీబాబు, విజయనాయుడు, వెంకటాచలం, వెంకటకృష్ణయ్య, శేఖర్, శ్రీనివాసులు, సుబ్బయ్య, భక్తులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** యునైటెడ్ ఫోరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను చూసి రాష్ట్ర వ్యాప్తంగా అగ్రవర్ణ కులాలకు చెందిన వారు సైతం యునైటెడ్ ఫోరంలో సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని ఆల్ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ యునైటెడ్ ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని యునైటెడ్ ఫోరం కార్యాలయంలో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షుడు డేగ రవి రాఘవేంద్ర, ఫోరం సభ్యులు అమర్నాథ్, గోపాల్, సుబాష్ చంద్రబోస్, అయ్యప్ప, మణి తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు ఆటోడ్రైవర్ మృతి

**ప్రజాశక్తి -తొట్టంబేడు:** వడదెబ్బకు వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని శివనాథపురం సమీపంలోని రాజీవ్ నగర్‌లో శుక్రవారం జరిగింది. రాజీవ్‌నగర్‌కు చెందిన సుకుమార్(37) రైల్వే స్టేషన్ వద్ద ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గురువారం ఆటో నడుపుకుంటుండగా ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే స్థానికుల సాయంతో ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు పొందాడు. ఇంటికి వెళ్లిన గంట తర్వాత మళ్లీ వాంతులు వస్తూ తీవ్రంగా బాధపడుతుండటంతో శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్ మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకువెళ్లాలని చెప్పడంతో మార్గమధ్యలోనే మృతి చెందాడు. మతుడుకి భార్య లలిత, కుమారులు చరణ్, చెర్రీ అనే ఇద్దరు పిల్లలున్నారు. నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం

**ప్రజాశక్తి-తొట్టంబేడు:** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని కాపు కాచి విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. తొట్టంబేడు మండలం శేషమనాయుడుకండ్రిగ నుంచి మినీ లగేజీ వ్యాన్ వాహనంలో సుమారు ఐదు టన్నుల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం అందింది. దీంతో విజిలెన్స్ అధికారులు రేషన్ బియ్యం ఉన్న వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. 5 టన్నుల రేషన్ బియ్యాన్ని పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలోని ఓ రేషన్ షాప్ లో భద్రపరిచారు. తొట్టంబేడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయించారు.

## ఆరోగ్యంతోనే విద్యాభివృద్ధి

**ప్రజాశక్తి-దొరవారిసత్రం:** ఆరోగ్యంతోనే విద్యాభివృద్ధి సాధ్యమని..వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దొరవారిసత్రం వైద్యాధికారి చైతన్య సూచించారు. శుక్రవారం పాలెంపాడు పాఠశాల ఆవరణలో నిర్వహించిన విలేజ్ డాక్టర్ క్లినిక్ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకున్నారు. ప్రతి గురువారం ఐరన్ మాత్రలు పిల్లలకు వేయాలని, దీంతో రక్తహీనత నిర్మూలించవచ్చని వైద్యాధికారి సూచించారు. శారీరక పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పలవురిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, ఏఎన్ఎం శ్రావణి, దొరతి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, డీఈవో శివ, ఆశా కార్యకర్తలు మంజుల, వీరమ్మ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

## పేదలకు సరుకుల పంపిణీ

**ప్రజాశక్తి-గూడూరు టౌన్ :** గూడూరు పట్టణంలోని డి.ఎస్.ఆర్ కమ్యూనిటీ హాల్‌లో వై.జె.పి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు శుక్రవారం ఫల సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతినెలా క్రమం తప్పకుండా తమ సంస్థ ఆధ్వర్యంలో ఫల సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. యువత సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. కార్యక్రమానికి దాతలుగా డాక్టర్ జనార్దన్ రెడ్డి , డాక్టర్ రోహిణి దంపతులు వ్యవహరించారు. కార్యక్రమంలో సెక్రెటరీ మనోజ్ కుమార్, ట్రెజరర్ గోపీనాథ్ రెడ్డి , ఫాస్ట్ ప్రెసిడెంట్ పెల్లేటి వెంకటరామిరెడ్డి, గురునాథం, ఎంజెఎఫ్ పాస్ట్ రీజన్ ఛైర్మన్ ఆర్. వి రావు, ఎల్.ఎన్.స్వామి, పీవీ రావు, రాధాకృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం, పీవీ శివరాం తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మహాసభపై సన్నాహక సమావేశం

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు సూచనలతో ఆగస్టు 7న నిర్వహించే ఓబీసీ మహాసభ జయప్రదానికి నాగరాజ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 18న సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తిరుపతి నగర పరిధిలోని రామతులసి కల్యాణ మండపంలో జరిగే ఈ సన్నాహక సమావేశానికి రాష్ట్ర బీసీ నాయకులు, రాయలసీమ జిల్లాల నాయకులు, నియోజకవర్గ ముఖ్య నేతలు, యువత తరలిరావాలని నాగరాజ గౌడ్ పిలుపునిచ్చారు.

## గృహనిర్మాణాలు వేగవంతం



**ప్రజాశక్తి-రేణిగుంట:** జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాలను పూర్తి చేయాలని ఎంపీడీవో హరిబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని తూకివాకం, సూరప్పకశం, అత్తూరు గ్రామ సచివాలయాలలోని సిమెంట్ స్టాక్ గోడౌన్ లను తనిఖీ చేశారు. సచివాలయాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయం కార్యదర్శులు, వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితోనే యువతకు ఉపాధి

**ప్రజాశక్తి-గూడూరు టౌన్:** నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంపొందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గ స్థాయిలో స్కిల్ హబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు తెలిపారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని ఐటీఐ కళాశాలలో గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు చేతుల మీదుగా స్కిల్ హబ్ ప్రారంభించారు. అనంతరం మినీ జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో యువతలోని స్కిల్స్ అభివద్ధి చేసేందుకు హబ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గూడూరు పట్టణంలో ఏర్పాటు చేసిన టైలరింగ్, ఎలక్ట్రిషన్, ప్లంబర్, బ్యూటీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు సంబంధించి అభ్యర్థులకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హత ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు జ్యోతి, శ్యామ్ మోహన్, వెంకటరమణ, శ్రీరాములు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టో అంశాలను తెలియజేద్దాం..!

**ప్రజాశక్తి-క్యాంపస్(రామచంద్రాపురం):** అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని గెలుపే ధ్యేయంగా ప్రతిఒక్కరూ కషి చేయాలని.. మేనిఫెస్టో అంశాలను గ్రామాల్లో తెలియజేయాలని.. 2024లో అధికారం ఖాయమని తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శుక్రవారం రామచంద్రాపురం మండలం కమ్మపల్లి యూనిట్ కి సంబంధించి తెలుగుదేశం పార్టీ పులివర్తి నాని ఆదేశాల మేరకు రామచంద్రాపురం మండలం అధ్యక్షుడు తిరుమల రెడ్డి అధ్యక్షతన చినబాబు ఆధ్వర్యంలో బూత్, సెక్షన్, క్లస్టర్ ఇన్‌ఛార్జీల సమావేశం జరిగింది. కార్యక్రమానికి పులివర్తి సుధారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో బూత్ కమిటీలు ఉత్సాహంగా పని చేయాలని, దీనికి కన్వీనర్లు ప్రధానంగా బాధ్యత తీసుకోవాలని సూచించారు. వైసీపీ పాలనపై ప్రజలు విసుగుతో ఉన్నారని.. ఈ సమయంలో వారంతా టీడీపీ వైపు ఆకర్షితులయ్యేలా చూడాలన్నారు. వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగడుతూ మహానాడు వేదికగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను, మిని మేనిఫెస్టోలోని అంశాలను ప్రతిఒక్కరికీ వివరించాలన్నారు. కార్యక్రమంలో రామచంద్రాపురం మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదరంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

**ప్రజాశక్తి-కేవీబీపురం:** మండలంలోని ఆదరం గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఎంపీపీ మునిలక్ష్మీ నందకుమార్ ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు సంక్షేమ పథకాలు అందాయా లేదా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకొని చిన్నపాటి సమస్యలను అప్పటికప్పుడే అధికారులకు తెలియజేసి వెంటనే పరిష్కారం చూపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కష్ణయ్య, జెడ్పీటీసీ సభ్యులు మూర్తి మునెమ్మ, సుబ్బయ్య, స్టేట్ ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పాడి వసంత లాల్‌బాబు యాదవ్, తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధవిరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రామ్మోహన్ వర్మ, వైస్ ఎంపీపీలు సరస్వతి రమేష్, డెరాల శ్రీనివాసులు, ఏపీ మోడల్ స్కూల్ ఛైర్మన్ హరిబాబు, నాగయ్య, హరి, జగదీష్, పర్వతాల బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# టాలీ సొల్యూషన్స్ టాలీ ప్రైమ్ 3.0 విడుదల

**ప్రజాశక్తి-తిరుపతి సిటి:** దేశంలోని ప్రముఖ వ్యాపార నిర్వాహణ సాఫ్ట్‌వేర్ ప్రదాత, టాలీ సొల్యూషన్స్ టాలీ ప్రైమ్ 3.0 ను విడుదల చేసింది. ఇది పూర్తిగా పునరుద్ధరించబడిన జిఎస్‌టి సొల్యూషన్, రిపోర్టింగ్ సామర్థ్యంలో గణనీయమైన మెరుగుదల, వ్యాపారులు బాకీ ఉన్న బకాయిలను వేగంగా వసూలు చేయడంలో సహాయపడే మెరుగైన సామర్థ్యం ఉందని టాలీ సొల్యూషన్స్ ఎండీ తేజస్ గోయెంకా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 సంవత్సరాల క్రితం జిఎస్‌టి ప్రయాణం ప్రారంభమైనప్పటి నుంచి సమ్మతి వ్యవస్థను సులభతరం చేయడానికి, కఠినతరం చేయడానికి ప్రభుత్వం చేసిన అనేక మార్పులను తాము చూశామన్నారు. ఈ స్థిరమైన మార్పును దృష్టిలో ఉంచుకుని, వ్యాపారాలు విశ్వాసంతో ముందుకు వెళ్లేలా చేయడానికి జిఎస్‌టి అనుభవాన్ని పూర్తిగా పునరుద్ధరించామన్నారు. తమ రిపోర్టింగ్ సిస్టమ్‌ను పరిగణలోకి తీసుకుని శోధన ఉపయోగించేందుకు, సామర్థ్యాలను సేవ్ చేయడానికి సులభమైన, అపరిమిత అనుకూల నివేదికలను సృష్టించగల సామర్థ్యాన్ని పరిచయం చేశామన్నారు. టాలీ ప్రైమ్ 3.0 వినియోగదారులు ఒకే టాలీ కంపెనీలో బహుల జిఎస్‌టిఐఎన్ డేటాను నిర్వహించగలుగుతారని, ఇది వ్యాపార డేటాను సులభంగా, సమర్థతతో ఒకే కంపెనీ వినియోగించి, తమ వ్యాపార డేటాను కేంద్రీయంగా నిర్వహించేందుకు వినియోగదారులకు అద్భుతమైన సౌలభ్యాన్ని అందిస్తుందన్నారు. నూతన ఆవిష్కరణ జిఎస్‌టి రిటర్న్‌లను, జిఎస్‌టిఆర్ 1, 2ఏ, 3బిలను మరింత సౌకర్యవంతమైన పద్ధతిలో పునరుద్ధరించేటప్పుడు ట్రయల్ బ్లేజింగ్ వేగాన్ని నిర్ధారిస్తుందన్నారు. ఇది డిజిటల్ చెల్లింపు అభ్యర్థన ఫీచర్‌ను అందిస్తుందని తెలిపారు. వ్యాపారులు ఇన్‌వాయిస్‌లు, ఇతర నివేదికల్లో చెల్లింపు లింక్‌లు, క్యూఆర్ కోడ్‌లను రూపొందించవచ్చన్నారు. టిఎస్ఎస్ సబ్‌స్క్రిప్షన్ ఉన్న వినియోగదారులకు కొత్త వెర్షన్ ఉచితంగా అందిస్తామని తెలిపారు.

## చిత్తూరు ఎంపీగా అవకాశమివ్వండి

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** రాబోవు ఎన్నికల్లో యువతకు తెలుగుదేశం పార్టీ 40 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటు స్థానానికి అవకాశం ఇవ్వాలని మాజీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దివంగత నారమల్లి శివప్రసాద్ మనువడు కేతన్ శివప్రీతమ్ టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోరారు. గురువారం కుప్పం పర్యటనలో ఉన్న చంద్రబాబును శివప్రీతమ్ కలిశారు.

## శ్రీధర్స్ అకాడమీలో ఇద్దరిలో ఒకరికి మెడికల్ సీటు

**ప్రజాశక్తి-తిరుపతి సిటి:** నీట్–2023 జాతీయస్థాయి పరీక్షా ఫలితాల్లో శ్రీధర్స్ అకాడమీ విద్యార్థులు ప్రతి ఇద్దరిలో ఒకరు మెడికల్ సీట్ సాధించారని ఆ కళాశాల మెంటర్ శ్రీధర్ తెలిపారు. స్థానిక ఎయిర్‌బైపాస్ రోడ్డులోని శ్రీధర్స్ అకాడమీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ విద్యార్థులు 48 మంది నీట్ పరీక్ష లకు హాజరైతే 22 మంది ఉత్తమ ఫలితాలు సాధించి మెడికల్ సీట్‌ను దక్కించుకున్నారన్నారు. తమ విద్యార్థులు 600పైగా మార్కులు ఐదుగురు, 500 నుంచి 600 మార్కులను 16 మంది సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. వారికి సహకరించిన అధ్యాపకులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నీట్‌లో ఎన్ఆర్ఐ విజయభేరి

**ప్రజాశక్తి-తిరుపతి సిటి:** ఇటీవల విడుదలైన నీట్–2023 జాతీయస్థాయి పరీక్షలో ఎన్ఆర్ఐ అకాడమీ తిరుపతిశాఖ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయభేరి మోగించారని ఆ కళాశాల సీఈవో, డైరెక్టర్ విద్యాసాగర్ తెలిపారు. స్థానిక ఎయిర్‌బైపాస్ రోడ్డులోని ఆ కళాశాల ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాటా్లడుతూ నీట్‌లో తమ విద్యార్థులు చిన్నయ్యగారి శ్రీధర్‌రెడ్డి 631/720, పి.భవ్యశ్రీ 620, ఎల్.మేద్రా 611, జె.సాయికల్యాని 552 మార్కులు సాధించారన్నారు. 600 పైగా మార్కులను ముగ్గురు, 500 నుంచి 600 మధ్య మార్కులు సుమారు 20 మంది విద్యార్థులు కైవసం చేసుకుని నీట్ పరీక్షలో అర్హత సాధించారన్నారు. ఎన్ఆర్ఐ తిరుపతి శాఖ నుంచి 110 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరైతే ఓపెన్, రిజర్వేషన్ కేటగిరిలో సుమారు 40 మంది విద్యార్థులు మెడికల్ సీటులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అబినందించారు. వారికి సహకరించిన అధ్యాపకులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మరో ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తాం: జిల్లా కలెక్టర్

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి అందిన క్లైయమ్స్‌ను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఓటర్ల జాబితాలో చేరికలు, తొలగింపు లు,ఓటర్ల నమోదు పై ఫిర్యాదులు తదితరంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు చిత్తూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్, డి ఆర్ ఓ ఎన్. రాజశేఖర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితాకు సంబంధించి చేరికలు,తొలగింపు లలో భాగంగా అందిన క్లెయిమ్ లను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 7 నియోజకవర్గాలు నుండి ఫారం-6 సంబంధించి ఇప్పటి వరకు 10,885 క్లైములు అందగా 2,065 క్లైములు పెండింగ్ లో ఉన్నవని, అలాగే ఫారం-7 సంబంధించి ఇప్పటి వరకు 6,380 క్లైములు అందగా 1,483 క్లైములు, ఫారం-8 సంబంధించి ఇప్పటి వరకు 2,666 క్లైములు అందగా 572 క్లైములు పెండింగ్ లో ఉన్నవని, వీటిని సత్వరం పరిష్కరించడం జరుగుతుందని, జిల్లాలో 05 జనవరి 2023 నాటికి 15,43,730 మంది ఓటర్లు ఉన్నారని, తదనంతరం ఇప్పటి వరకు 7,889 మందిని కొత్త ఓటర్లుగా నమోదు చేయడం, వలసలు, మరణాలు వంటి వివిధ కారణాల ద్వారా 11,317 మందిని ఓటరు లిస్టు నుండి తొలగించడం జరిగిందని, దీనిని మరో మారు ఇంటింటి సర్వే లో భాగంగా పరిశీలించడం జరుగుతుందని, ఓటర్లల జెండర్ రేషియో 1017 ఉన్నవని తెలిపారు. జిల్లాలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఓటర్లు 155 మంది, 8312 మంది యువ ఓటర్లు, 109 మంది హిజ్రా ఓటర్లు ఉన్నారని, ఓటరు నమోదు కు సంబంధించి అందిన ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**ప్రజాశక్తి-పులిచెర్ల:** ఆటో, కారు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలు... పులిచెర్ల నుంచి రొంపిచెర్లకు వెళ్లే మార్గమధ్యంలో శుక్రవారం సాయంత్రం ఆటోను ఇండికా కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. పాకాల మండలం ఈ పాలగుట్టపల్లికు చెందిన మునిరెడ్డి, సంపూర్ణమ్మ, కుమారమ్మ, బావమ్మ, మునిలక్ష్మి తదితరులు స్వగ్రామం నుంచి ప్యాసింజర్ ఆటోలో రొంపిచెర్లకు వెళ్లి తిరుగు ప్రయాణమయ్యారు. పులిచెర్ల సమీపంలోని ఓ మలుపు వద్ద వస్తుండగా పులిచెర్ల నుంచి రొంపిచెర్ల వైపుకు వెళుతున్న ఇండికా కారు ఢీకొంది. దీంతో ఆటోలో ఉన్న మునిరెడ్డికి తీవ్ర గాయాలు కాగా మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మునిరెడ్డి పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతి రుయాకు తరలించారు. తిరుపతి రుయాలో మునిరెడ్డి మతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సేంద్రియం..ఆరోగ్యం..!

- ప్రకృతి వ్యవసాయానికి పెరుగుతున్న ఆదరణ
- ప్రాచీన ఉత్పాదక పద్ధతులు మళ్లీ వెలుగులోకి..
- పుడమి ఆరోగ్యమే ప్రజల ఆరోగ్యం

**- ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):**
సనాతన భారతీయ వ్యవసాయ పద్దతులు మనిషిని పూర్తి ఆరోగ్యంగా ఉంచాయని నిరూపిత అవుతున్న సమయంలో నేడు యావత్ దేశ వ్యాప్తంగానే కాకుండా భారత వ్యవసాయ పద్ధతులను ప్రపంచ రైతులు అవలంభిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులతో పాటుగా ప్రజలకు తెలియజేయడానికి " వర్ద్ " సంస్థ ద్వారా నిరంతరం కృషీవలుడు డాక్టర్ కె.గంగాధరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పుడమి తల్లి ఆరోగ్యాన్ని కాపాడుతూనే మంచి ఆరోగ్యకరమైన పంటలను పండించి ప్రజలకు అందించాలనే లక్ష్యంతో 1996లో వర్ద్ సేవా సంస్థను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల్లో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక అవగాహన, శిక్షణను ఇవ్వడానికి పిచ్చాటూరు మండలంలోని చెంచురాజు కండ్రిగలో ప్రకృతి వ్యవసాయ పాఠశాలను ప్రారంభించారు.

**రైతుల్లో మార్పు కోసం...**
రసాయన వ్యవసాయంలో ఉన్న రైతాంగాన్ని ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయించడం కష్టమైనా ఎంతో ఓపికతో వారికి అవగాహన, ఎరువుల వినియోగంతో దెబ్బతింటున్న నేల సారం, ఇటువంటి విషయాలను వారికి వివరించి సేంద్రియ వ్యవసాయం వైపు నడిపించారు . గంగాధరం కృషికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది. దీంతో వ్యవసాయ క్షేత్రాలలోనే సేంద్రియ ఎరువుల ఉత్పత్తి కార్యక్రమం ప్రారంభించి విషయ పరిజ్ఞానం అందిస్తూ రైతులను సేంద్రియ ఎరువులు స్వయంగా తయారు చేసుకునే అవకాశాన్ని, అవసరాన్ని గుర్తించేటట్లు చేశారు. రైతులు స్వయంగా తయారు చేసిన సేంద్రియ ఎరువులు ఒకచోటకు చేర్చి " మేళాలు " నిర్వహించి రైతులు వారి వారి అనుభవాలు పంచుకోవడానికి, అవకాశాన్ని కల్పించడంతో చాలా సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించారు. ఈ సత్ఫలితాలను రాష్ట్రస్థాయి అధికారులకు పంపించడంతో ఈ సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రాచుర్యం చేయడానికి నిర్ణయించారు. ఆ సమయంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి రాష్టంలో సేంద్రియ ఎరువులు ప్రోత్సహించడానికి సంస్థను విస్తరణ కేంద్రంగా (ఎక్స్టెన్షన్ సెంటర్‌గా) గుర్తించి ఇతర జిల్లాలకు వ్యాప్తి చేసే అవకాశం ఏర్పడింది. "కాపార్టు" హైదరాబాదు కేంద్ర సంస్థ కూడా రాష్టంలో సేంద్రియ వ్యవసాయ విస్తరణకు వర్ద్ సేవలను వినియోగించాలని నిర్ణయించింది. మొదట మహిళా సంఘాలకు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడానికి కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. రాష్టంలో మొట్టమొదట సేంద్రియ వ్యవసాయంపై పెద్ద ఎత్తున 10 రోజుల కార్యక్రమం చేశారు.

**సేంద్రియ ఉత్పత్తులకు మార్కెటింగ్...**
సేంద్రియ వ్యవసాయం చేపట్టిన రైతులకు ప్రత్యేక

మార్కెటింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదటగా 2006లో తిరుపతిలో "ఆర్గానిక్ బజారు" ఏర్పాటు అయ్యింది. మధ్య దళారీలు లేకుండా నేరుగా వినియోగదారులకు అందించడంతో రైతుల సంతోషించారు. ఈ కార్యక్రమం రాష్టంలో ఎంతో మంది యువతకు మార్గదర్శకమయ్యింది. నేడు సేంద్రియ ఉత్పత్తులు పట్టణ ప్రాంతాలలో విస్తారంగా అందుబాటులోకి రావడానికి నాటి ప్రయత్న ఫలంతో ప్రశంసలు వచ్చాయి. ఈ సందర్భంలో సుభాష్ పాలేకర్ ప్రకృతి వ్యవసాయ ఉద్యమకారులతో పరిచయమై సేంద్రియ పద్ధతి కన్నా ప్రకృతి వ్యవసాయ విధానాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని వాటిని ప్రోత్సహిస్తూ మూడు రోజుల కార్యక్రమం వర్ద్ సంస్థ ద్వారా అందించారు. 2007లో 9వ తేదీ నుండి 11 వరకు మూడు రోజుల పాటు తిరుపతి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ కళాశాల ఆడిటోరియంలో ఉమ్మడి రాష్టం నుంచి 600 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంపై బీజం వేసిన ఘనత వర్ద్ సంస్థకు దక్కింది. 2012లో టీటీడి సహకారంతో సుభాష్ పాలేకర్ 5 రోజుల శిక్షణ కార్యక్రమానికి కార్యాచరణ, ప్రకతి వ్యవసాయంపై పూర్తిస్థాయి కరపత్రాన్ని తయారు చేయడానికి సహకారాన్ని అందించారు. వర్ద్ చేపట్టిన విస్తరణ ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే ప్రకృతి వ్యవసాయ పథక రూపకల్పనకు సిద్దమయ్యింది. దీని అమలులో రీసోర్స్‌పర్సన్‌గా గంగాధరం చిత్తూరు, నెల్లూరు జిల్లాలో విశిష్ట సేవలను అందించారు.

### ప్రకృతి లేనిదే మానవ మనుగడ లేదు

ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఆహార పదార్థాలను తిన్న మనిషి నేడు వ్యవసాయంతో ఆహార సృష్టికర్తగా మారాడు. కాని ఆనాటి భారత సనాతన వ్యవసాయ పద్ధతులను కాలక్రమేనా విస్మరిస్తూ రావడంతో ఆహార ఉత్పతుల్లో నాణ్యత కొరవడి ఫలితంగా శక్తిలేని ఆహారాన్ని తీసుకుంటున్నామని స్పష్టమైంది. అనేక పర్యవసానాల తరువాత ప్రాచీన వ్యవసాయ పద్ధతులైన సేంద్రియం, ప్రకృతి వ్యవసాయానికి పునర్జీవం పోసి ప్రజలకు అందిస్తున్నాం. వర్ద్ సేవా సంస్థను ప్రారంభించి తద్వారా అనేక గ్రామాల్లోనే కాకుండా జిల్లాలకు, అటు నుండి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలకు అందిస్తూ ఆరోగ్యవంతులుగా చేయగలుగుతున్నాం. ప్రకృతి లేనిదే మనిషి జీవనం సాగదు కనుక పుడమి ఆరోగ్యమే ప్రజల ఆరోగ్యమని గ్రహించాలి.

- డాక్టర్ కె. గంగాధరం
వర్ద్ కార్యదర్శి, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహకులు.

# 'హృదయాలయం'లో మరో గుండెమార్పిడి

### చెన్నయ్ నుంచి తిరుపతికి తరలింపు

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ**

తిరుపతి శ్రీ పద్మావతి చిన్నపిల్లల హదయాలయంలో మరో గుండె మార్పిడి శస్త్రచికిత్సను శుక్రవారం రాత్రి విజయవంతంగా నిర్వహించారు. తమిళనాడులో రోడ్డు ప్రమాదానికి గురైన నాగరాజ్ (27)అనే యువకుడు బ్రెయిన్ డెత్ కు గురికావడంతో అక్కడ వైద్యుల సూచన మేరకు అతని కుటుంబ సభ్యులు అవయవదానానికి అంగీకరించారు. దీంతో చిన్న పిల్లల హదయాలయంలో చికిత్స పొందుతున్న కడప జిల్లాకు చెందిన ఓ 13 ఏళ్ల వయసు గల బాలికకు అతని గుండెను అమర్చేందుకు వైద్యులు నిర్ణయించారు. చెన్నై నుండి తిరుపతికి విమాన సర్వీసులు లేకపోవడంతో రోడ్డు మార్గం ద్వారా గుండెను తరలించేందుకు చర్యలు చేపట్టారు. చెన్నై సెంట్రల్ లోని రాజీవ్ గాంధీ ఆసుపత్రిలో నాగరాజు శరీరం నుంచి వేరు చేసిన గుండెను అంబులెన్సు ద్వారా గంట 50 నిమిషాల వ్యవధిలో తిరుపతికి చేర్చారు. ఇక్కడ వైద్యులు అప్పటికే ఆపరేషన్ థియేటర్లో సర్జరీకి అవసరమైన అన్నీ సిద్ధం చేసి ఎదురుచూస్తున్నారు. సరిగ్గా రాత్రి 10 గంటల సమయంలో తిరుపతి స్విమ్స్ ఆస్పత్రి పక్కనున్న శ్రీ

పద్మావతి చిన్నపిల్లల హదయాలయానికి చేరుకుంది. అప్పటికే సిద్ధంగా ఉన్న వైద్య బందం ఆ గుండెను బాధితులకు అమర్చేందుకు పూనుకున్నారు. రాత్రంతా సుమారు 7 గంటల పాటు వైద్యులు శ్రమించి శస్త్ర చికిత్స విజయవంతం చేశారు. తక్కువ సమయంలో 140 కిలోమీటర్ల దూరం నుంచి గుండెను తిరుపతికి చేర్చేందుకు పోలీసులు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి, సహకరించడంతో పోలీస్ బందాన్ని పలువురు అభినందించారు.

# ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేనా..!

## పెరిగిన నిర్మాణ వ్యయం - గృహ నిర్మాణాలు ప్రారంభించకుంటే పట్టాలు రద్దు

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** సొంత ఇల్లు పేదోళ్లకు కలేనే మిగిలిపోతున్నాయి. స్థలం ఇచ్చారు. ఇల్లుకట్టుకోమన్నారు. ఇచ్చిన అరకొర సెంటు స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలంటే ఎట్లలేదన్నా రూ. 5 లక్షలకు పైగా ఖర్చు చేయాల్సిందే. ప్రభుత్వం ఇచ్చే రూ. 1.80 లక్షలు ఏపాటికి సరిపోకపోవడంతో ఇళ్ల నిర్మాణాలు అర్థాంతరంగా ఆగిపోవడంతో జగనన్న కాలనీలు మొండి గోడలు, పునాదులకే పరిమితమయ్యాయి. జిల్లాలోని కొన్ని జగనన్న కాలనీల్లో ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసినా ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదార్లు పూనుకోవడం లేదు. ఎగుడుదిగుడు గుట్టలు, కొండలు కావడంతో చదును చేసేందుకు రూ. 50 నుంచి 60 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోందని లబ్ధిదార్లు వాపోతున్నారు. మరో వైపు రోడ్లు, విద్యుత్, డ్రైనేజి, నీరు వంటి మౌళిక వసతుల కల్పించడంతో ప్రభుత్వ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లాలో 2020-21 సంవత్సరంలో జగనన్న కాలనీల పేరుతో ఇండ్లు పేదలకు పట్టాలు మంజూరు చేశారు. నాలుగేళ్లలో సిమెంటు, ఇటుకలు, కమ్మి ఇతర గృహ నిర్మాణ సామగ్రి రెండింతలు పెరిగింది. పెరిగిన నిర్మాణ వ్యయం లబ్ధిదార్లకు భారంగా మారుతోంది. ప్రభుత్వం జిల్లా అధికారులు ఉగాది, సంక్రాంతి, జూలై 31 అంటూ డెడ్‌లైన్లు పెడుతున్నా లబ్ధిదార్లు నిర్మాణాలు ఆసక్తి చూపడంలేదు. మౌళిక వసతులు కల్పించడంతో పాటు పెరిగిన నిర్మాణ వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని గృహనిర్మాణాలకు బుణాన్ని పెంచాలని లబ్ధిదార్లు కోరుతున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1039 లేఔట్లలో 1,67, 308 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసింది. గృహ నిర్మాణ వ్యయం ఒక్కో గృహానికి రూ. 1,80వేలుగా నిర్ణయించారు. ఒక్కో లబ్ధిదారుడికి 340 చదరపు అడుగులు స్థలం కేటాయించారు. జగన్న గృహ నిర్మాణాల్లో చిత్తూరు జిల్లా పురోగతిలో ఉన్నా ఆశించిన మేర ఇండ్ల నిర్మాణాలు పూర్తికాలేదు. ప్రస్తుతం 1,56,082 గృహాలు నిర్మాణపు దశ, 1,22,348 గృహాలు బేస్‌మెంట్ దశలో ఉన్నాయి. ఇప్పటి వరకు గృహ నిర్మాణాల కోసం రూ. 1,498.40 కోట్లు ఖర్చు చేశారు. 56, 91,847 బస్తాల సిమెంట్, 10,07,460 టన్నుల ఇసుక లబ్ధిదార్లకు గృహనిర్మాణశాఖ అందించింది.

పునాదుల దశలోనే ఉన్న జగనన్న కాలనీలు

ఇండ్ల నిర్మాణా చేపట్టకుంటే పట్టాలు రద్దు

జూన్ 31లోగా జగనన్న కాలనీల్లో ఇండ్ల నిర్మాణాలకు ప్రారంభించాలి. ఇలా ప్రారంభించకుంటే ప్రభుత్వం 2020,21లో జగనన్న కాలనీల పేరుతో లబ్ధిదార్లకు మంజూరు చేసింది. ఇలా మంజూరైన ఇండ్లను జూన్ 20 కల్లా ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించకుంటే ఇండ్ల పట్టాలను రద్దు చేయాలని తాహశీల్దార్లను జిల్లా కలెక్టర్ స్వయంగా ఆదేశించారు. ఇంటి పట్టా, ఇల్లు,పొస్సషన్ సర్టిఫికెట్ రద్దు చేస్తామంటూ గృహనిర్మాణశాఖ అధికారులు లబ్ధిదార్లపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. జిల్లాలో గృహ నిర్మాణాలు నేటి పారంభించని వారు దాదాపు 40 నుంచి 50 వేల మంది వరకు ఉంటారని గృహ నిర్మాణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. జూన్ 20వ తేది గడువు దగ్గర పడుతున్న కొద్ది లబ్ధిదార్లలో ఇంటి పట్టా, ఇల్లు,పొస్సషన్ సర్టిఫికెట్ రద్దు చేస్తారేమో అనే గుబులు మొదలైంది. ప్రతి శనివారం అర్బన్, రూరల్ పరిధిలో హౌసింగ్ డే గా గృహ నిర్మాణశాఖ అధికారులు లౌఔట్లను పరిశీలించి గృహనిర్మాణాలు ప్రారంభించేలా లబ్ధిదార్లకు అవగాహన కల్పించి నిర్మాణాలు ప్రారంభించేలా లబ్ధిదార్లకు అవగాహన కల్పించాలి. మరో వైపు డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న లబ్ధిదార్లకు వారు ఉన్న గ్రూపు నుండి గృహ నిర్మాణం కోసం వడ్డీ లేకుండా బుణాలు పొందేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా క్రింద స్థాయిలో అమలు కావడం లేదు. గ్రూపు సభ్యులు ఆమోదించకపోవడం ఒక వ్యక్తి రూ. 50 నుంచి 70 వేల ఇచ్చేందుకు సభ్యులు అంగీకారం తప్పనిసరి ఇలా ఇచ్చేందుకు అనేక సంఘాల్లో గ్రూపు సభ్యుల నుండి అభ్యంతరాలు వస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అధికార్లు ఎంత తొందర పెడుతున్నా పెరిగిన నిర్మాణ వ్యయం, ప్రభుత్వం ఇచ్చే రూ. 1,80 వేలు ఏమాత్రం సరిపోకపోవడం, మౌళిక వసతుల లోపం వంటి సమస్యలతో గృహ నిర్మాణాలకు లబ్ధిదార్లు ముందుకు రావడం లేదు. గృహ నిర్మాణ వ్యయం పెంచడంతో పాటు మౌళిక వసతుల కల్పించాలని లబ్ధిదార్లు కోరుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే జూలై 31 నాటికి తలపెట్టిన సమూహిక గృహ ప్రవేశాలు మరో మారు వాయిదా పడకతప్పేలా లేదు.

గృహ నిర్మాణ సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ ( ఫైల్‌ఫోటో)

## దొరస్వామి కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి-క్యాంపస్(రామచంద్రాపురం):** మండలంలో తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి శుక్రవారం సుధారెడ్డి పర్యటించారు. కుప్పం బాదూరు పంచాయతీ వడ్డికాల్వ ఏడబ్బ్యూ గ్రామానికి చెందిన దొరస్వామి ఆకస్మికంగా మతి చెందారన్న సమాచారం తెలుసుకుని ఆయన మతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దొరస్వామి సతీమణి బాలమ్మ కు ధైర్యం చెప్పి ఓదార్చారు. రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెంచురామిరెడ్డి తల్లి ధనమ్మ మతి చెందారు. స్థానిక నేతల సమాచారంతో పులివర్తి సుధారెడ్డి అక్కడికి చేరుకున్నారు. ధనమ్మ మతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

## పార్కింగ్ సమస్యను పరిష్కరించాలని వినతి

**ప్రజాశక్తి-రేణిగుంట :** రేణిగుంట పట్టణంలోని బుగ్గవీధిలో ఇస్మాయిల్ మసీదు పార్కింగ్ సమస్యను పరిష్కరించాలని ఆ మసీద్ మత పెద్దలు వైసీపీ టౌన్ ప్రెసిడెంట్, కో- ఆప్షన్ సభ్యులు సుభాన్ రాజా ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దారు భార్గవికి వినతిపత్రం అందించారు. అలాగే రేణిగుంట సిఐ సుబ్బారెడ్డి, సర్పంచ్ నగేషం, ఎంపీడీవో హరిబాబులను కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఇస్మాయిల్ మజీద్ ముత్తవల్లి వలి సాహెబ్, సదర్ ఖాదర్‌బాషా, ట్రెజరర్ షాజహాన్, ఆటో బావజాన్, వైసీపీ యువ నాయకుడు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన సమితి తిరుపతి కన్వీనర్‌గా తులసీదాస్

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** శాలివాహన సమితి తిరుపతి పార్లమెంట్ కన్వీనర్‌గా ఆముదాల తులసీదాస్‌ను టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆముదాల తులసీదాస్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పార్టీ అధిష్ఠానం ఇచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని 2024 ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి.నరసింహ యాదవ్, తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మన్నూరు సుగుణమ్మ, రాష్ట్ర సాలివాహన అధ్యక్షులు పోతులయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 19న శ్రీవారి ఆర్జిత సేవా టిక్కెట్ల కోటా విడుదల

**ప్రజాశక్తి - తిరుమల**

శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల సెప్టెంబర్ నెల కోటాను జూన్ 19న విడుదల చేయనుంది. భక్తులు 'తిరుపతి బాలాజీ' వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చని టిటిడి పేర్కొంది. సెప్టెంబరు నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాద పద్మారాధన ఆర్జిత సేవల ఆన్ లైన్ లక్కీడిప్ కోసం జూన్ 19వ తేదీ ఉదయం 10 గంటల నుండి 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన వాళ్లు సొమ్ము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవాటికెట్లను జూన్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. సెప్టెంబర్ నెల కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవ వర్చువల్ సేవల కోటాను, అదేవిధంగా వాటికి సంబంధించిన దర్శన టికెట్ల కోటాను జూన్ 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. సెప్టెంబర్ నెల అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జూన్ 23వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. ఆగస్టు 27 నుంచి 29వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాల సేవా టికెట్ల కోటాను జూన్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. భక్తులు ఈ విషయాలను గమనించి సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని టిటిడి పేర్కొంది.

## 30లోపు పిఎం కిసాన్

# ఈకేవైసి పూర్తి చేయాలి

**జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద రావు**

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

ఈ నెల 30 వ తేదీ లోపు ఇ-కెవైసి ప్రక్రియ పూర్తి చేసుకున్న రైతులు మాత్రమే పి.ఎం. కిసాన్ పథకానికి అర్హులని, కావున రైతులందరూ ఇ-కెవైసి పూర్తి చేసుకొని లబ్ది పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద రావు తెలిపారు. శు క్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. రైతు భరోసా కేంద్రాలు, రైతులకు వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు, రాయితీ పై రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాల సరఫరా, కిసాన్ డ్రోన్లు సరఫరా అంశాలపై విశదంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. ఖరీఫ్ లో సాగు చేసిన పంటల వివరాలను జూలై మొదటి వారం నుండి ఈ-పంట యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించడంలో ఎన్ఎఫ్ఎస్ఎం పథకం ద్వారా 150 రాగి మినీ కిట్స్ రకాలను రైతులకు ఉచితంగా అందిస్తున్నారు. ఖరీఫ్ 2023 సీజన్ కు గాను 50 శాతం సబ్సిడీ పై పచ్చిరొట్ట పంటల విత్తనాలు, 40 శాతం సబ్సిడీ పై వేరుశనగ విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంటాయన్నారు. అగ్రికల్చర్ బి.ఎస్.సి, అగ్రికల్చర్ ఇంజనీరింగ్, ఇంజనీరింగ్ డిప్లొమా, ఇంజనీరింగ్ చదివిన నిరుద్యోగ యువతకు ఉచితంగా 12 రోజులపాటు శిక్షణ ఇస్తూ, ఈ శిక్షణ కాలం పూర్తయిన వారికి డ్రోన్ ఫైలెట్ సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా అధికారులు పథకాలు గురించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథరామిరెడ్డి, జిల్లా సిరికల్చర్ అధికారి గీతారాణి, మత్స్యశాఖ అధికారి శ్రీనివాస నాయక్, మైక్రో ఇరిగేషన్ శాఖ అధికారి సతీష్, జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ సుమతి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం

**ప్రజాశక్తి-కార్వేటినగరం:** రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం తధ్యమని, అలాగే జీడి నెల్లూరు నియోజకవర్గం నుంచి డాక్టర్ థామస్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపాలని, ఇందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని జీడి నెల్లూరు కోఆర్డినేటర్ భీమినేని చిట్టిబాబు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం కార్వేటినగరం మండల పార్టీ కార్యాలయంలో పరిచయ కార్యక్రమం సమావేశానికి పార్టీ అధ్యక్షులు చెంగ్రాయల్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కలిసిమెలిసి ఐకమత్యంగా ఉంటూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. జిడి నెల్లూరు ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ మాట్లాడుతూ ఆరు మండలాల నుంచి వచ్చిన అధ్యక్షులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ఉంటూ టీడీపీని గెలిపించి చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. డాక్టర్ థామస్ కార్వేటినగరం టిడిపి కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా టిడిపి కార్యకర్తలు పూల వర్షం కురిపించి, థామస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దాము, మాజీ డిఎల్‌డిఎ ఛైర్మన్ తిరుమలనాధ్, జీడి నెల్లూరు బిసి సేల్ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతుల అందజేత

విజయపురం

**ప్రజాశక్తి-విజయపురం:** మండలంలోని శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం జగనన్న విద్యా కానుకలను పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ అంజలి, ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సునీత అందజేశారు. ప్రథమ స్థానం పొందిన ఆర్తికి రూ.3 వేల నగదు, మెడల్, ప్రశంసాపత్రం, ద్వితీయ స్థానం జాహ్నవికి ప్రశంసాపత్రాలతోపాటు రూ.2 వేల నగదు, తతీయ స్థానం పొందిన చరణ్ తేజకు రూ.వెయ్యి నగదు, మెడల్, ప్రశంసాపత్రంను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకుమారి, వెంకటేశులు, జ్ఞాన ప్రసాద్, విజయ్ కుమార్, గోపి, విజయ్ వర్మ పాల్గొన్నారు.

**వెదురుకుప్పం:** మండలంలోని ఆళ్లమడుగు ఉన్నత పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యం పథకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆళ్లమడుగు సర్పంచ్ నవనీతమ్మ కుమారుడు కామసాని దామోదర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ లోకనాథ్ రెడ్డి, ఎక్స్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గంగాధర నెల్లూరు:** నెల్లేపల్లె హైస్కూల్‌లో ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా 10వ తరగతిలో ఉత్తమ మార్కులతో రాణించిన విద్యార్థులకు ప్రథమ స్థానం యశ్వితకు రూ.3వేలు, ద్వితీయ స్థానంలో డీఎన్ జశ్వంత్, యోషిత ఒక్కొక్కరికి రూ.2వేలు, తతీయ స్థానంలో సంధ్య, దిషిత లకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి ప్రోత్సాహనగదు, మెడల్, ప్రశంసా పత్రాలను ఎంపీపీ అనిత, ఎంపీడీవో శ్రీదేవి, సర్పంచ్ రవీంద్ర రెడ్డి, మండల వైస్ ఎంపీపీ బేబిలు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం భాస్కర్ నాయుడు, బిల్డింగ్ కమిటీ ఛైర్మన్ రామలింగారెడ్డి, స్కూల్ విద్యాకమిటీ ఛైర్మన్ గోవర్ధన్ రెడ్డి, అసిస్టెంట్ హెచ్ఎం యుగంధర్ ఆచారి, నేతలు వెంకటరెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బైరెడ్డిపల్లి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెల్లిపట్లలో జగనన్న ఆణిముత్యాలులో భాగంగా 10వ తరగతిలో అత్యధిక మార్కులు సంపాదించిన మొదటి బహుమతి ఎస్.భవ్య 557 మార్కులు, రెండో బహుమతి జైకుమార్ 556 మార్కులు, మూడో బహుమతి బిందు 533 మార్కులు సాధించిన వీరికి శుక్రవారం ప్రధానోపాధ్యాయులు రామారావు అధ్యక్షతన శుక్రవారం వైస్ ఎంపిపి రూపా జై కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన కార్యక్రమంలో భాగంగా దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్‌లు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్న బొడ్డమ్మ, సాంబయ్య, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు

# దళితులకు రక్షణ కల్పించాలి

**ప్రజాశక్తి-గంగవరం:** మండలంలోని కల్లుపల్లి పంచాయతీకి చేరిన బూడిదపల్లె దళితులకు అగ్రకులాల వారి నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ శుక్రవారం జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గంగవరం తహశీల్దార్ కార్యాలయం ముందు బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం మాట్లాడుతూ బూడిదపల్లె నరసింహులు కుటుంబం 60 సంవత్సరాల నుంచి కాపురం ఉంటున్న ఇంటి స్థలములో బాత్రూం నిర్మాణం చేపడుతుంటే చూసి ఓర్వలేని అగ్రకులాలవారు నిర్మాణ పనులు చేయకుండా అడ్డుపడడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. గ్రామంలో దళితవాడకు వచ్చే తాగునీటి పైపులైన్ ధ్వంసం చేసి రెండు సంవత్సరాల నుంచి నీళ్లు రానివ్వకుండా చేస్తున్నారంటే అక్కడ దళితుల పరిస్థితి ఎలా ఉంటుందో మండల అధికారులు దష్టి సారించాలన్నారు. గతంలో గ్రామం వద్ద దళితులకు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని శ్మశానానికి కేటాయిస్తే దాన్ని కూడా అగ్రకుల పెత్తందారులు ఆక్రమించుకొని శవాలను ఖననం చేయనివ్వకుండా అడ్డుపడడం దుర్మార్గమన్నారు.

గ్రామస్తులు పొలాలకు, చెరువులకు వెళ్లే రహదారులను సైతం ఆక్రమించి దారి లేకుండా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ ఎస్సీ, ఎస్టీ మానిటరి కమిటీలతో దళితులకు అవగాహన కల్పించాల్సిన అధికారులే బాధ్యతారాహిత్యం వ్యవహరించడం వలన ఎస్సీ ఎస్టీలను దాడులతోపాటు, వివక్షకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. అనంతరం తహశీల్దార్ అమర్‌నాథ్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మణి, బోయకొండయ్య రాజేశ్వరి, రాజమణి, సుబ్రహ్మణ్యం, నరసింహులు, బాల నాగరాజు, బాధితులు పాల్గొన్నారు.

## పుస్తకాల అందజేత

**ప్రజాశక్తి-యాదమరి:** కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అచ్చు పుస్తకాలను సర్పంచ్ రాధ మురళి, వైస్ సర్పంచ్ ఇలియాజ్, ఎంపీటీసీ దుర్వాసులు అందించినట్లు ప్రిన్సిపల్ ఎపి లలిత శుక్రవారం తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ మండలంలోని బాలికలందరూ కె.గొల్లపల్లె హైస్కూల్‌లో ఏర్పాటు చేసి బాలికల కాలేజీని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం బాలికల ఉన్నత చదువులకోసం ఎంతో కషి చేస్తున్నదని, కావున అందరూ ప్రభుత్వ బడుల్లో, కాలేజీల్లో చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు దామోదర్ రెడ్డి, మధుసూధన్, కనకాచారి, భాస్కర్ రెడ్డి, మదన్ మోహన్, వాణి, రాజ రాజేశ్వరి, సుధాకర్, ఉష పాల్గొన్నారు.

## గురువులు ఎక్కడ ఉన్నా పూజింపబడతారు

**ప్రజాశక్తి-చౌడేపల్లి:** గురువులు ఎక్కడ ఉన్నా పూజింపబడతారని యువ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఈశ్వర్ రెడ్డి, మరో ఆరుగురు ఉపాధ్యాయులు బదిలీపై వెళుతుండగా వారిని ఘనంగా సన్మానించారు. ముందుగా ప్రధానోపాధ్యాయుడిని ఓపెన్ టాప్ కారులో పూల జల్లులతో ఊరేగించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మిద్దింటి కిషోర్ ప్రసంగిస్తూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత గురువులు పూజింపబడతారని తెలిపారు. సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులే అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాజుల రామ్మూర్తి, ఎంపీటీసీ శ్రీరాములు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మురళి, ఉమాశంకర్ రెడ్డి, రాజేంద్ర, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు అందుబాటులో వైద్యం

**ప్రజాశక్తి-యాదమరి:** ప్రజలకు వైద్యపరంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకే జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహిస్తున్నట్లు సిహెచ్ఒ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మోర్దానపల్లి సచివాలయంలో ఈవోఆర్‌డి హరి ప్రసాద్ రెడ్డి, మోర్దానపల్లి, బుడితిరెడ్డి పల్లి సర్పంచులు మీనా, వాసుదేవ రెడ్డిల అధ్యక్షతన జన ఆరోగ్య సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ఒ మాట్లాడుతూ వైద్యపరంగా తాము అందిస్తున్న సేవలను వివరించారు. పేదలకు వైద్యం మరింత చేరువచేయాలనే ఉద్దేశంతో 104 ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కింద మోర్దానిపల్లి సచివాలయ పరిధిలో 180 కొత్తపల్లి, బుడితిరెడ్డిపల్లి గ్రామాల్లో కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంటు వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలకు ఫ్రైడే-డ్రైడే పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌పిహెచ్ విష్ణు ప్రియ, ఏఎన్ఎం విమల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల తహశీల్దార్‌గా రవికుమార్

**ప్రజాశక్తి-కార్వేటినగరం:** మండల తహసీల్దార్‌గా రవికుమార్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో పుత్తూరు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసి కార్వేటినగరానికి పదోన్నతిపై రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులకు రెవెన్యూ సమస్యలు లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు.

## జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ

**ప్రజాశక్తి-వెదురుకుప్పం:** మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ కొండకింద పల్లి జడ్పీ హైస్కూల్లో జగనన్న విద్యా కానుక కిట్లను శుక్రవారం సర్పంచ్ భారతి చిన్నస్వామి ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హరి విజయ శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, ఎంపీపీ బండి నాగరాణి హేమసుందర్ రెడ్డి, ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కన్నన్ జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-కుప్పం:** నియోజకవర్గ దళిత నాయకుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నన్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం అన్నా క్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు కన్నన్ మాట్లాడుతూ మాధవ సేవ కన్నా మానవసేవే గొప్ప అనే పెద్దల సూక్తిని పాటిస్తూ ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా పేదవాడి కడుపు నింపే ఈ గొప్ప కార్యక్రమంలో నేను పాలు పంచుకోవడం పూర్వజన్మ సుకతం అని, కడుపు నిండిన పేదవాడి ఆశీర్వాదాలతో మరింత నా జీవితంలో ఎదుగుదలను చేకూరుతుందన్న ఆలోచన ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కె. కష్ణన్, ప్రకాష్, కుటుంబ సభ్యులు, నియోజకవర్గంలోని కన్నన్ అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా శుక్రవారం పూజ

**ప్రజాశక్తి-వెదురుకుప్పం:** మహాభారతం ఆలయంలోని శ్రీకష్ణ, ద్రౌపది సమేత ధర్మరాజుల వారి సన్నిధిలో శుక్రవారం పూజ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చవటగుంటకు చెందిన ఇండియన్ బ్యాంక్ సుబ్రహ్మణ్యం రెడ్డి, మంజుల దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ అర్చకులు దేవతా మూర్తులకు అభిషేక, పూజ, కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ధర్మకర్త ఉమాపతి రెడ్డి, ఛైర్మన్ హరినాథ్ రెడ్డి, పెద్దలు ఆంజనేయులు రెడ్డి, కృష్ణారెడ్డి, కొండారెడ్డి, హరినాథ రెడ్డి పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యను అందించడమే ధ్యేయం

**ప్రజాశక్తి-పలమనేరు:** విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే ధ్యేయంగా మా పాఠశాల ఉపాధ్యాయులు శ్రమిస్తున్నారని శ్రీ శారద ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ హైస్కూల్ కరస్పాండెంట్ కేవస్ పుష్పలత రెడ్డి, అధ్యక్షులు కష్టారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు అబాకస్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే 6 నుంచి 10వ తరగతి వరకు ఐఐటి, మెడికల్ ఫౌండేషన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కేజీ సెక్షన్ విద్యార్థులకు ప్లే వే మెతడుతో అనుభవజ్ఞులు అంకితభావం గల ఉపాధ్యాయులచే బోధన అందిస్తున్నామని తెలిపారు. 2023-24వ సంవత్సరంలో జరిగిన పదో తరగతి ఫలితాల్లో 500 మార్కులు పైగా 30 మంది విద్యార్థులు, ఫస్ట్ క్లాస్ మార్కులు 67 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. నర్సరీ నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని, వ్యాన్ సౌకర్యం కలదని, ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలను సందర్శించాలని కోరారు.

## జాబ్ క్యాలెండర్ ఎక్కడ..?

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** మాటతప్పని, మడమతిప్పని నాయకుడు జగన్మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరం జనవరిలో ఇస్తానన్న జ్యాబ్ క్యాలెండర్ ఎక్కడ అని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టిఎల్ వెంకటేష్ ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక చిత్తూరు పట్టణంలో ఎస్‌టియు కార్యాలయంలో హెచ్ బాలాజీ రావు అధ్యక్షతన ఏఐవైఎఫ్ చిత్తూరు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలైనా ఇంతవరకు ఉద్యోగాల నోటిఫికేషన్ రాకపోవడం చూస్తుంటే నిరుద్యోగులు పట్ల ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు, వలసలు పోయే పరిస్థితి ఉందన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నవారు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ వేలకు వేలు ఖర్చు చేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. మరి కొంతమంది యువకులు ఉద్యోగాలు లేక బెట్టింగ్ యాప్‌లు, లోను యాప్‌ల మోజులో పడి వారి వేధింపులు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు ఈ రాష్ట్రంలో చాలా జరుగుతున్నాయన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాశక్తి-పెద్దపంజాణి:** మండలంలోని కోగిలేరు సచివాలయం వద్ద శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. గంగవరం మండలం కల్లుపల్లికి చెందిన సామాజిక, ప్రజాసేవకుడు చిన్న జన్మదినాన్ని పురస్కరించుకొని కోగిలేరులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చిన్న తెలిపారు. పలమనేరుకు చెందిన సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఆర్ఎన్ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో వైద్యులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి 160 మందికి ఉచిత వైద్య చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, కంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కోగిలేరు సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఆర్ఎన్ హెల్త్ కేర్ ఆసుపత్రుల వారి సహకారంతో సామాజిక సేవా సంఘ సంస్కర్త, ప్రజా సేవకుడు చిన్న జన్మదిన సందర్భంగా కోగిలేరులో ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందించ తగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణపతి, వీఆర్వో సుధాకర్, సచివాలయ సిబ్బంది, ఆర్ఎన్ హెల్త్ కేర్ డాక్టర్ రవితేజ, సిబ్బంది వేణు, పార్థసారథి, కీర్తి, వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అనుగుణంగా విద్యాబోధన

**ప్రజాశక్తి-పలమనేరు:** విద్యాబోధనలో మార్పులు చోటుచేసుకుంటున్న సందర్భంగా వాటిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, వాటికి అనుగుణంగా విద్యాబోధన ఉంటుందని వాణి విద్యాశ్రమం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ పీఎం లక్ష్మీ ప్రసాద్ అన్నారు. విద్యా సంవత్సరం ఆరంభం దష్ట్యా ప్రజాశక్తితో ఆమె మాట్లాడారు. మంచి విద్య అందిస్తూనే వాటితో పాటు సమాజంలోని అంశాలను జోడిస్తూ విద్యా బోధనలో తమ మంతు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందివ్వాలనే ఉద్దేశంతో ఈ స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యాయుల సహకారంతో గడచిన ఏడాది పదో తరగతిలో మంచి ఫలితాలను సాధించామన్నారు. తమ స్కూల్లో చేరే విద్యార్థులకు అన్ని రంగాల్లో శ్రమించే విధంగా ప్రణాళికాపరంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. భవిష్యత్‌కు ఉపయోగపడే విధంగా చదువు ఉండాలన్న లక్ష్యంతో సి.బి.ఎస్.ఇ సిలబస్‌తోనే బోధన చేపడుతున్నామని తెలిపారు. తమ స్కూల్లో చదివే విద్యార్థులు భవిష్యత్‌లో తమ కాళ్లపై తాము నిలబడేలా తయారు చేయనున్నామని అన్నారు. తమ స్కూల్ విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ విద్యనూ పరిచయం చేయనున్నామని, ఇందుకు చిన్నస్థాయి తరగతుల నుంచే ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఒక్కో ఏడాది ఉన్నత పాఠశాల తరగతులు వారిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతేడాది ఉన్న 8వ తరగతి విద్యార్థులతోనే ఈ ఏడాది 1వ తరగతి ప్రారంభించనున్నామని అన్నారు. క్రమేపీ పదో తరగతి వరకు పాఠశాల తరగతులు ఉంటాయని తెలిపారు.

స్థానికంగా ఉన్న ఉపాధ్యాయుల్లోని నైపుణ్యాలను గుర్తించి వారి ద్వారా విద్యార్థులకు బోధిస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయులకు కూడా బోధనలో మెళకువలను నేర్పుతూ వాటిని తరగతి గదిలో వినియోగించేలా శిక్షణ ఇస్తున్నామని. పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థుల రాకపోకలకు వీలుగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. అధునాతమైన వసరులతో టెక్నాలజీని అందిపుచ్చుకునే విధంగా తరగతి గదులు తీర్చిదిద్దాను న్నారు. డిజిటల్ విద్యాబోధనకు శ్రీకారం చుట్టకున్నామన్నారు. గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ వంటివి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. కార్పొరేట్ విద్యను తక్కువ ఫీజులతో అందిపుచ్చున్న విద్యా సంస్థ వాణి విద్యాశ్రమం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మాత్రమేనని లక్ష్మీ ప్రసాద్ అన్నారు. ఎకరా 30 సెంట్లు విస్తీర్ణంతో పాఠశాల ప్రాంగణం, ఇండోర్ గేమ్స్ టేబుల్ టెన్నిస్, యోగ, డ్యాన్స్, త్రో బాల్, వాలీబాల్, కోకో, కబడ్డీ, షటిల్, టెన్నిస్ కోర్ట్, కిడ్స్ పార్కులతో ఏర్పాటు చేశామని తెలిపారు.

# లక్ష్యాలు పూర్తి చేయకుంటే చర్యలు

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని వారి పై చర్యలు తీసుకుంటామని జిల్లానీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు గంగాభవాని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక డ్వామా సమావేశ హాల్‌లో చిత్తూరు క్లస్టరు పరిధిలోని గుడిపాల, యాదమరి, తవణంపల్లి, చిత్తూరు ఏ.పి.ఓలు, జేఈలు, ఈసీ లు, టిఏలు క్షేత్ర సహాయకులకు కేటాయించిన లక్ష్యాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ మీకు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని తెలిపారు. ఎక్కువ మందికి ఉపాధి పనులు కల్పించాలన్నారు. కూలీలను పెంచాలని, ఉపాధి కూలీలు తక్కువగా ఉన్నందువలన, పని దినాలు తక్కువగా వుందన్నారు. ఎస్‌సి, ఎస్టీ కుటుంబాలు, వికలాంగుల కుటుంబాలకు ఇచ్చిన జాబ్ కార్డులలో 70 శాతం మందికి పని కల్పించాలన్నారు. పండ్ల తోటల పెంపకం సంబంధించి నెలాఖరు లోపల పిట్టింగ్ పూర్తి చేయాలన్నారు. జూలై 10వ తేది లోపల మొక్కలు నాటించాలని ఆదేశించారు. క్లోసర్ ఒఫ్ వర్క్స్ ఈసీలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటలలోపు యన్ఎంయంఎస్ యాప్ ద్వారా క్షేత్ర సహాయకులు కూలీల హాజరు పంపించాలని, అట్లు పంపని వారిపైన చర్యలు తీసుకొంటామని తెలిపారు. కార్యక్రమంలో సమావేశానికి ఏపిడి బి.సుబ్రమణ్యం ఏపీఓ లు, చిన్నరెడ్డమ్మ, లలిత, ఎన్.బాల, జేఈలు, ఇ. మధుసూదన్, రమ్య మండల స్థాయి టిఏలు, క్షేత్ర స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వి.కోటలో వికసించిన విద్యా కుసుమాలు

**ప్రజాశక్తి-వి.కోట:** ఒకప్పుడు అన్ని రంగాల్లో వెనుకబడిన ప్రాంతం.. నేడు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించే స్థాయిలో వి.కోట విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారు. గతంలో వి.కోటలో ఒకే ఒక ఉన్నత పాఠశాల అందుబాటులో ఉండగా నేడు 26 ప్రభుత్వ 8 ప్రైవేట్ పాఠశాలలతో మొత్తంగా 34 ఉన్నత పాఠశాలలు మండల ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. వీటికితోడు ప్రభుత్వ జూనియర్ కళాశాల, నాలుగు ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, రెండు డిగ్రీ కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. వి.కోటలో చదువుకున్న వందలాది మంది విద్యార్థులు ఇంజనీర్లు, డాక్టర్లుగా వివిధ ఉన్నత పదవుల్లో స్థిరపడి ఈ ప్రాంతానికి మంచి గుర్తింపును తీసుకొచ్చారు. ప్రభుత్వ బడుల నుంచి ఎమ్మెల్యే, జడ్పీ స్థాయికి: వి.కోట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన జి.శ్రీనివాసులు ప్రస్తుతం చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, అలాగే ఇదే పాఠశాలలో చదివిన వెంకటే గౌడ ప్రస్తుతం పలమనేరు ఎమ్మెల్యేగా కొనసాగుతూ ఈ ప్రాంతానికే

జీవిత

ప్రవల్లిక



ఇదే పాఠశాలలో చదువుకున్న జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ

మంచి గుర్తింపును తీసుకొచ్చారు. వీరి స్ఫూర్తితో అనేకమంది విద్యార్థులు కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా చదువుల్లో రాణిస్తున్నారు. మండలం దాటి జిల్లా, రాష్ట్రస్థాయికి: కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా గ్రామీణ ప్రాంతమైన వి.కోట విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధిస్తూ ఈ ప్రాంతానికే గర్వకారణంగా నిలుస్తున్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో స్థానిక వాణి పాఠశాల విద్యార్థిని జీవిత 592 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఆరవ స్థానంలోనూ, జిల్లా టాపర్‌గా నిలిచింది. అదే విద్యాసంస్థలకు చెందిన ప్రవల్లిక ఎంపీసీ గ్రూపులో 980 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంక్ పొందింది. వి.కోట బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కీర్తన 554 మార్కులతో ప్రైవేటుకు దీటుగా రాణించారు. మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రూసా నిధులు మంజూరయ్యాయి. దీని నిర్మాణాలు చేపడితే మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా అందుబాటులోకి రానున్నదని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# క్రమశిక్షణే మా విజయ రహస్యం

**ప్రజాశక్తి-పలమనేరు:** తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధనలో మెళకువలను నేర్పుతూ చేయనున్నామని బ్రహ్మర్షి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ తేజ అన్నారు. విద్యా సంవత్సరం ఆరంభం నేపథ్యంలో ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. తమ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు బోధనలో ప్రణాళికను అనుసరించి ఉంటుందన్నారు. చిన్నతనం నుంచే ఐఐటి విద్యకు ఫౌండేషన్ చేయనున్నామని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యతో పాటు, భవిష్యత్తులో తాను ఏమి కావాలి అనే నిర్ణయం స్వతంత్రంగా తీసుకొనే విధంగా ఆలోచనా శక్తిని పెంపొందించనున్నామని తెలిపారు. గడచిన ఏడాది పదో తరగతి ఫలితాల్లో పట్టణంలో తామే మొదటిస్థానం పొందామన్నారు. అందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చూపిన కృషి ప్రధానమని అన్నారు. సాంకేతిక విజ్ఞానం పరంగా కూడా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. మాధ్యమంలో బోధనతో పాటు గ్రంథాలయం, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ వంటి సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. స్థానికతను ప్రాధాన్యతగా తీసుకుని విద్యార్థుల్లో నిబిడీకృతమైన విజ్ఞానాన్ని వెలికితీసే విధంగా బోధనలో నైపుణ్యం ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణతో పాటు విద్యార్థుల్లో క్రమ శిక్షణ ప్రాధాన్యత తీసుకొస్తున్నామన్నారు. తమ పాఠశాల్లో చేరే విద్యార్థి అన్ని రంగాల్లో ముందుండే విధంగా తయారు చేయనున్నామని తెలిపారు. ఆత్మ రక్షణ కోసం కరాటే, యోగా, ఆధ్యాత్మికత, మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే విధంగా క్యూర్యులేటివ్ కార్యక్రమాలూ నేర్పుతున్నామని తెలిపారు. తమ ఆంగ్ల పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఆట పాటలతో విద్యాబోధన ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాలకు వస్తే ఆనందంతో పాటు విద్య అందిస్తామన్నారు. అందరికీ అందుబాటులో అధునాతనమైన తరగతి గదుల మధ్య విద్యా బోధన ఉంటుందని పద్మజా తెలిపారు.

## ఉత్తమ బోధనకు ఆదర్శ హైస్కూల్ చిరునామా

**ప్రజాశక్తి-పలమనేరు:** క్రమశిక్షణతో కూడిన ఉత్తమ బోధనకు చిరునామాగా నిలుస్తుంది పట్టణంలోని శ్రీ ఆదర్శ హైస్కూల్. 25 సంవత్సరం సుదీర్ఘ అనుభవం గల పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నడుస్తూ పరిసర ప్రాంత విద్యార్థుల ప్రగతికి దోహద పడుతున్న విద్యాసంస్థగా పేరుగాంచింది. 1 నుంచి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన చేస్తూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అవసరమైన ఐఐటి ఫౌండేషన్ కోర్సులను సైతం ఆరో తరగతి నుంచి అందుబాటులోకి తెచ్చింది. విశాలమైన భవన సదుపాయం పర్నిచర్ విద్యార్థులకు ల్యాబ్ సదుపాయం కల్పించడమే కాకుండా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అన్ని పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణ అందించడం ఇక్కడ ప్రత్యేకత. 23 24 సంవత్సరంలో 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 576 మార్కులతో గౌస్యభాను, 571 మార్కులతో మల్లికా కణం, 560 మార్కులతో నేహ, 556 మార్కులతో హారిక 554 మార్కులతో హుజైపా, 550 మార్కులతో అలిమ సార, 549 మార్కులతో ప్రియాంక 540 మార్కులతో లహరిక 538 మార్కులతో సహిస్తా 531 మార్కులతో పిర్దోస్ అప్ప 521 మార్కులతో హనియా ఫాతిమా 521 మార్కులతో హర్షవర్ధన్ 517 మార్కులతో తాహీర్, 516 మార్కులతో గుణ శ్రీ 506 మార్కులతో లలిత, 500 మార్కులతో శివ శంకర్‌లు సాధించారు అనుభవతముతైన ఉపాధ్యాయుల కాకుండా విద్యార్థుల ప్రగతియంగా పాఠశాల నిర్వహిస్తున్న యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు తమ సహకారం అందించాలని కోరుతున్నారు. గత 25 సంవత్సరాలుగా 10వ తరగతి నుండి 100% ఉత్తీర్ణ సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ శ్రీ ఆదర్శ హై స్కూల్ అని కరస్పాండెంట్ జి శ్రీనివాసులు నాయుడు తెలిపారు.

## శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ వీసీ బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి - క్యాంపస్**

తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉప కులపతిగా సిరికల్చర్ విభాగ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ భారతి బాధ్యతలు స్వీకరించారు. యూనివర్సిటీ అభివద్ధికి తన శాయశక్తులా కషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్నటువంటి పద్మావతి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనంతో పూర్ణకుంభ ఆహ్వానంతో యూనివర్సిటీ ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి జిల్లా వడమాలపేట మండలం, వడమాల గ్రామానికి చెందిన భారతి ఎంఎస్సి జువాలజీ ధార్వాడ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్, పిహెచ్డి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి పోస్ట్ డాక్టోరియల్ డిగ్రీ చైనా నుండి పొందారు. 1987లో మహిళా వర్సిటీ సిరికల్చర్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా చేరారు. 1993లో అసోసియేట్ ప్రొఫెసర్గా, 2001లో ప్రొఫెసర్గా ఉద్యోగోన్నతి పొందారు. అదే వర్సిటీలో అకడమిక్ డీన్ గా, సైన్స్ కాలేజీ డీన్గా, ఎగ్జామ్స్ డీన్గా, సిరికల్చర్, జువాలజీ, బయోటెక్ విభాగాలకు హెచ్.ఓ.డిగా, ఎస్వీ జూ అడ్వైజరీ కమిటీ సభ్యురాలిగా బాధ్యతలు నిర్వహించారు. 35 ఏళ్ల బోధన, 40 ఏళ్ళ పరిశోధనానుభవం కలిగిన భారతి 4 పుస్తకాలు రాశారు. 147 పరిశోధనా పత్రాలు ప్రచురితమయ్యాయి. 2008లో బెస్ట్ టీచర్ అవార్డును పొందారు. 2017 ఇస్కా సదస్సులో ఉమెన్ సైన్స్ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ గా పని చేసిన ఆమె, కర్నాటక పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాన్ని రూపొందించారు. శుక్రవారం ఆమె మహిళా విశ్వవిద్యాలయం విసిగా బాధ్యతలు స్వీకరించారు. తాను అధ్యాపకురాలిగా పనిచేసిన యూనివర్సిటీకే వీసీ కావడం ఆనందంగా ఉందని ప్రొఫెసర్ భారతి తెలిపారు. యూనివర్సిటీ అభివద్ధికి తన శాయశక్తులా కషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన సమాజ్ అధ్యక్షులు మహేందర్నాయక్ పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

## రోడ్లపై వ్యర్థాలు వేస్తే చర్యలు : కమిషనర్

**తిరుపతి టౌన్ :** రోడ్లపై భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తాచెదారం లేకుండా చూడాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. నగరంలోని 34, 35 డివిజన్లలో శుక్రవారం ఉదయం కమిషనర్ పర్యటించారు. రోడ్లపై ఇసుక, రాళ్లు నిల్వ చేస్తున్న భవన యజమానులకు చెప్పి వాటిని తొలగించాలన్నారు. వ్యర్థాలను రోడ్లపైనే వదిలేస్తే జరిమానాలు విధించాలన్నారు. ఓపెన్ సైడ్ కాల్వలను మూసేయాలన్నారు. టిఫిన్ సెంటర్లలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని నిర్వాహకులకు సూచించారు. జరిమానాలు విధించాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణకు ఆదేశాలు జారీ చేశారు. షాపు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ మోహన్, మున్సిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

# ఆకాశంలో హాయ్‌హాయ్... 'కోట'ంతా జాయ్‌జాయ్...!

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

'ఆకాశంలో హాయ్‌హాయ్... కోటంతా జాయ్‌జాయ్'... తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులతో పాటు తిరుపతి నగర వాసులకు అద్భుత అవకాశం. తిరుపతి చుట్టుపక్కల అందాలను ఆకాశం నుంచి తిలకించేందుకు అరుదైన అవకాశం అందుబాటులోకి వచ్చింది. 'ఏరో డాన్' అనే సంస్థ తీసుకు వచ్చిన జాయ్ రైడ్‌ని శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే చెవిరెడ్డి ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ విజయానంద రెడ్డితో కలసి హెలికాప్టర్ ఎక్కి చంద్రగిరి కోట వరకు వెళ్లి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి పోలీస్ గ్రౌండ్ నుంచి ప్రారంభమయ్యే జాయ్ రైడ్ వల్ల తిరుపతి, చంద్రగిరి చుట్టు ప్రక్కల ప్రదేశాలను విహంగ వీక్షణం చేయొచ్చని, నాలుగు రోజుల పాటు ట్రయల్ రన్ నిర్వహిస్తారని వెల్లడించారు. ఆరు సీట్ల కెపాసిటీ వున్న హెలికాప్టర్‌లో పైలట్ కాకుండా ఐదుగురు పర్యాటకులు ఎక్కేందుకు అవకాశముందన్నారు. చంద్రగిరి కోట అందాలను ఆకాశం నుంచి తిలకించే అద్భుతమైన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏరోడాన్ సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ తిరుపతి పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుంచి చంద్రగిరి పోర్టు వరకు వెళ్లి తిరిగి తీసుకొస్తామని, ఈ రైడ్ కేవలం 8 నిమిషాల్లోనే పూర్తవుతుందని, ఒకగంటకు ఆరు రైడ్లు నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం ఒక్కొక్కరికి రూ.6 వేలు వసూలు చేస్తున్నట్లు వివరించారు. శ్రీవారి దర్శనం కోసం తిరుపతికి వచ్చే వేలాది మంది భక్తులతో పాటు తిరుపతి వాసులకు చుట్టు పక్కల అందాలను ఆకాశం నుంచి చూపించాలనే మంచి ఉద్దేశంతోనే ఈ రైడ్ ప్రారంభిస్తున్నట్లు ఏరో డాన్ ప్రతినిధులు చెప్పారు. నాలుగు రోజుల పాటు నిర్వహించే రైడ్ సక్సెస్ అయితే తిరుపతి టు చెన్నై మార్గంలో కూడా ప్రవేశపెట్టే ఆలోచన ఉందని స్పష్టం చేశారు.

**'జాయ్‌రైడ్' ప్రారంభించిన చెవిరెడ్డి**

తిరుపతిలో...

తొట్టంబేడులో...

# ప్రభుత్వ పాఠశాలల్లో 'ఆణిముత్యాలు'

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్, తొట్టంబేడు**

పిల్లల ఉజ్వల భవిష్యత్తు, మెరుగైన విద్యను అందించడం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎనలేని కషి చేస్తున్నారని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. తిరుపతిలోని శ్రీ పండిట్ జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ లో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలుగా అభివర్ణిస్తూ ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, నగర మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత లు వారిని సన్మానించి ఆశీస్సులు అందించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీర్చిదిద్దారన్నారు. అధునాతనమైన వసతులతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించామన్నారు. నాడు నేడు ద్వారా స్కూల్‌ని కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అందరూ ఉత్తమ ర్యాంకులు సాధించి స్కూల్స్ కి, ఉపాధ్యాయులకి, తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శేఖర్, యంఈఓ ప్రభాకర్ రాజు, కార్పొరేటర్ బసవ గీత, గంగమ్మ గుడి చైర్మన్ కట్ట గోపి యాదవ్, కో ఆప్షన్ మెంబర్ వెంకట్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు బాలసుబ్రమణ్యం, ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సురేష్, మంగమ్మ, అరుణ పాల్గొన్నారు.

**తొట్టంబేడులో...** మండలంలోని కన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వైసీపీ కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు , వైస్ ఎంపీపీ మల్లికమ్మ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ... పదో తరగతి పాస్ అయిన ఆణిముత్యాలు ఎల్. ఉషారాణి (557) మార్కులు , కె.వేణు చంద్రిక ( 552) మార్కులు , ఎస్. వెంకట సాయి (533 ) మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారి చేతుల మీదగా విద్యార్థులకు ఆణిముత్యాలు పురస్కారాలు అందజేశారు. వాసుదేవ నాయుడు మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పాస్ అవుతున్నారని రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో సీటు కోసం అధిక పోటీ ఉంటుందని అన్నారు. ప్రతిష్టాత్మకంగా విద్యను అందించాలని లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ ప్రేమ్ కుమార్ , వెంకటేశ్వర్లు , విద్యా కమిటీ వైస్ చైర్మన్ , భాస్కర్ రెడ్డి , ప్రధానోపాధ్యాయులు దామోదర్ పాల్గొన్నారు.

# అమరరాజాకు 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' అవార్డు

**రేణిగుంట :** భారతదేశంలోని ప్రముఖ పారిశ్రామిక, ఆటోమోటివ్ బ్యాటరీల తయారీ సంస్థ అమర రాజా బ్యాటరీస్ లిమిటెడ్ 2023లో ఉద్యోగులు పనిచేయడానికి ఉత్తమమైన కంపెనీగా ప్రతిష్టాత్మకమైన గుర్తింపును పొందినట్లు వెల్లడించింది. 'ది గ్రేట్ ప్లేస్ టు వర్క్' నిర్వహించిన అధ్యయనం ప్రకారం భారతదేశంలో పని చేయడానికి ప్రసిద్ధి చెందిన ఉత్తమ కంపెనీల జాబితాలో (2023) కంపెనీ అత్యంత ఆకర్షణీయమైన రీతిలో 55 వ ర్యాంక్ సాధించింది. ఆటోమోటివ్ ఇండస్ట్రియల్ బ్యాటరీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరినేని హర్షవర్ధన్ మాట్లాడుతూ 'తమ విజయానికి తమ ఉద్యోగులే చోదకశక్తి' అని అన్నారు. హెచ్ఆర్ గ్రూప్ ప్రెసిడెంట్ జయక్రిష్ణ, చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ సి.నరసింహులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ద్రవిడ యూనివర్సిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** ద్రవిడ యూనివర్శిటీలో 250 మంది కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి 50 రోజులుగా పోరాటం చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమని, వెంటనే పరిష్కారం చేసే దిశగా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేంద్రన్, జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజులు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి వేతనాలు పెంచాలని యూనివర్సిటీ అధికారులకు వ్రాత పూర్వకంగా నోటీస్ ఇచ్చి పోరాటబాట పడితే దాన్ని పరిష్కారం చేసే దిశగా ఆలోచించాలే గాని కార్మికులను భయపెట్టే పని చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. సమస్యల పరిష్కారానికి ఆ దిశగా ప్రయత్నాలు చేయాలే తప్ప భయపడితే యూనివర్సిటీ కార్మికులు ఒంటరిగా లేరని వారికి రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు అండగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలు ఇవ్వకుండా పాత వేతనాలు ఇస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. మానవతా దక్పథంతో పిల్లల భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని శాంతియుతంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. అలాంటి శాంతియుత పోరాటాన్ని కార్మికులను రెచ్చగొట్టే పద్ధతుల్లో పోటీ కార్మికులు పెట్టి పని చేయిస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. అలాంటి చర్యలను కార్మికులు ఐక్యంగా తిప్పికొడతారని తెలిపారు. సిఐటియు అనుబంధ సంఘాలన్నీ ద్రవిడ యూనివర్సిటీ కార్మికులకు మద్దతుగా రోజూ పోరాటాలు చేస్తాయని హామీ ఇచ్చారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు అండగా ఉంటుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని యూనివర్సిటీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పోరాటానికి సంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబులురాజు, కార్మిక యూనియన్ నాయకులు రవిలతో పెద్ద సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డిటి కుమారస్వామికి సన్మానం

**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** మండల డిప్యూటీ తహసీల్దార్‌గా కొనసాగుతున్న కుమారస్వామి తహశీల్దార్‌గా పదోన్నతి సాధించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం బైరెడ్డిపల్లి మండల తహసీల్దార్‌ను రెవెన్యూ ఉద్యోగులు అభినందించి గజమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే తక్షణం పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్వేయర్, విఆర్ఒ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న 'గడపగడపకు మన ప్రభుత్వం'

**ప్రజాశక్తి-పాలసముద్రం:** మండలంలోని తొమ్మిది సచివాలయాల పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నేటితో ముగియనున్నదని ఎంపీపీ శ్యామల శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ శివ ప్రకాష్ రాజు మాట్లాడుతూ మండలంలోని తొమ్మిది సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి గ్రామాల్లో వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించి, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమం నేటితో ముగియనున్నదని, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకావాలని తెలిపారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు:** ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్, పార్లమెంటు టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, పార్లమెంట్ టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి జీవరత్నంలు వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ ఆఫీస్‌లో శుక్రవారం ఉదయం డిటి తులసిరామ్‌కు టిడిపి నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాదయాత్రలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని ప్రస్తుత సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని నిలదీశారు. ప్రభుత్వ శాఖలలో మూడు లక్షల పైన ఉన్న కార్మికులను 10,177 మందిని మాత్రం రెగ్యులర్ చేయడం దారుణం అన్నారు. కార్యక్రమంలో టిఎన్‌టియుసి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మాధవరెడ్డి, పార్లమెంట్ టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కోదండ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ముని రాజుల యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ హౌసింగ్ ఆఫీస్ పని వేళలు తెలపండి

**ప్రజాశక్తి-పుంగనూరు:** స్థానిక రూరల్ హౌసింగ్ ఆఫీస్‌కు రోజువారీ పదుల సంఖ్యలో లబ్దిదారులు వస్తున్నా కార్యాలయంలో సిబ్బంది ఒక్కరూ అందుబాటులో లేకపోవడం దారుణమని సిపిఐ పట్టణ కార్యదర్శి రామ్మూర్తి విమర్శించారు. శుక్రవారం ఉదయం కార్యాలయం వద్ద లబ్దిదారులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రామ్మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 30లక్షల మందికి ఇండ్లు ఇప్పిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న నేపథ్యంలో ఆఫీస్ లో అధికారులు లేకపోవడం ఏంటన్నారు. హౌసింగ్ అధికారుల వ్యవహారం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ ఉద్యమానికి జిల్లా సహాయ కార్యదర్శి టి జనార్ధన్ పాల్గొంటారని పేర్కొన్నారు.

# చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం: కలెక్టర్

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంలో చిత్తూరు జిల్లా మహిళా సమాఖ్య ద్వారా తయారుకాబడిన పలు చిరుధాన్యాల ఉత్పత్తులకు విదేశాలలో కూడా మంచి మార్కెట్ లభించడం ఎంతో గర్వకారణమని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న చిత్తూరు జిల్లా మహిళా సమాఖ్య సంఘ సభ్యులు చిరుధాన్యాలతో తయారుచేసిన పలురకాల తినుబండారాల ఉత్పత్తులను అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రానికి ఎగుమతి చేస్తున్న సందర్భంగా డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఎంకె తులసి ఆధ్వర్యంలో జిల్లా మహిళాసమాఖ్య సభ్యులు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ఛాంబర్‌లో కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆయన చేతుల మీదుగాఉత్పత్తులను విదేశీ మార్కెట్ లోకి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా మహిళా సమాఖ్య స్వయం సమద్ధి సాధిస్తూ.. ఆర్థిక వనరులను సొంతంగా సమకూర్చుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ఎగుమతి ఆర్డర్ ఎగువ సరఫరా కొరకు పలురకాల చిరుధాన్యాలతో తయారు చేసిన రాగమురుకులు, సజ్జచెక్కలు, సజ్జ అరిసెలు, కొర్రలడ్డు, రాగి లడ్డు, జొన్న లడ్డు, సజ్జలతో చేసిన బూరెలు, జొన్న మిక్చర్ వంటి పలురకాల తినుబండారాలను స్వయం సహాయక సంఘ మహిళలు తయారుచేయడం జరిగింది. ఉత్పత్తుల మన్నిక ఎక్కువకాలం ఉండడం కొరకు మంచి ప్యాకింగ్ మెళకువలు పాటించడం ద్వారా వాటి క్వాలిటీ పెంచడం జరిగిందని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. మొట్ట మొదటి ఎగుమతి ఆర్డర్ జిల్లా కలెక్టర్ ద్వారా మార్కెట్ లోకి ప్రవేశపెట్టడం తమకు చాలా సంతోషంగా ఉందని స్వయం సహాయక సంఘ మహిళలు అభిప్రాయం వ్యక్తం చేశారు. విదేశాలలో మంచి గిరాకీ ఉన్న మన చిరుధాన్యాల ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించడానికి తగినన్ని ప్రణాళికలు సిద్ధంచేసుకోవడం జరిగిందని ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి అన్నారు. కార్యక్రమంలో జెడిఎం సరితా రెడ్డి, జిల్లా సమాఖ్య సభ్యులు నూర్జహాన్, సెల్వీ, లోకేశ్వరి, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

### రాగి పంటను ప్రోత్సహించండి

జిల్లాలో రాగి పంట సాగును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాగి పంట సాగు విస్తీర్ణంను సంవత్సరానికి 15 వేల హెక్టార్లలో సాగుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా రాగిని కొనుగోలుచేసేందుకు అవకాశాలు కలవని తెలిపారు. వర్షాధార పంటగా రాగి పంటను పండించేలా, అంతర పంటగా రాగిని పండించేందుకు రైతులకు అవగాహన పెంచాలని తెలిపారు. రాగి పంటను పండించేందుకు మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించాలని, దీనితో పాటు ప్రతి ఆర్‌బికె పరిధిలో రైతులకు ఈ అంశం పై అవగాహన పెంచాలన్నారు. తద్వారా జిల్లా పౌర సరఫరాల సంస్థకు రాగిని అధికంగా మన జిల్లా నుండి అందించేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఆర్ఒ ఎన్ రాజశేఖర్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు మురళీధర్, మధుసూదన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### జాతీయ రహదారుల సమస్యలపై తహశీల్దార్లు దృష్టిపెట్టాలి

జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల పనులు, చిత్తూరు-తచ్చురు, చెన్నై- బెంగళూరు రహదారుల అభివద్ధికి సంబంధించి క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారంపై తహసీల్దార్లు ప్రత్యేక దష్టి పెట్టి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా అభివద్ధికి తోడ్పడే రహదారులు, ఇతర సంబంధింత అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఆర్ఒ ఎన్. రాజశేఖర్‌తో కలసి సంబంధించిన జిల్లా స్థాయి అధికారులతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ హెచ్-140, 147 లకు సంబంధించి విచారణ అనంతరం 3జి పబ్లిష్, బంగారుపాళ్యం-పలమనేరు ప్యాకేజీ-2, బంగారుపాళ్యం-గుడిపాల ప్యాకేజీ-3, పురోగతిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, చిత్తూరు-తచ్చురుకు సంబంధించిన బాధితులకు నష్టపరిహారం వెంటనే అందజేయాలని చిత్తూరు ఆర్‌డిఒను ఆదేశించారు. ఎన్ హెచ్ 42 లో భాగంగా వి.కోట, బైరెడ్డిపల్లి మండలాల మీదుగా బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన 3 డి ప్రతిపాదనలు సిద్ధంచేయాలని పలమనేరు ఆర్డీఓను ఆదేశించారు. కాణిపాకం గుడికి సంబంధించి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపట్టవలసిన అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కాటేజీల నిర్మాణం, గోశాల నిర్వహణకు అవసరమైన స్థలం గుర్తింపుకు, గుడికి అప్రోచ్ రోడ్డుకు బౌండరీస్ నిర్ణయించాలని ఈ విషయంలో చిత్తూరు ఆర్‌డిఒ ఐరాల తహసీల్దార్ తో సమన్వయం చేసుకొని చర్యలు చేపట్టాలని తెలిపారు.

## బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి-శాంతిపురం:** శాంతిపురం మండల తహశీల్దార్‌గా నరసింహులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పుంగనూరు మండలం డిప్యూటీ తహ శీల్దార్‌గా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై శాంతిపురం మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

**ఎస్ఆర్ పురం:** మండల తహశీల్దార్‌గా జయ ప్రకాష్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎమ్మార్వో షబ్బీర్ భాష ఎసిబికి పట్టుబడి వెళ్లడంతో ఆస్థానం ఖాళీ ఉండటంతో ఆయన స్థానంలో ఎస్ఆర్ పురం డిప్యూటీ తహ శీల్దార్ లోకనాథ్ పిళ్లై ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా ఉన్నారు. ఆస్థానంలో చిత్తూరు కలెక్టరేట్‌లో డిప్యూటీ తహశీల్దార్‌గా జిల్లా సివిల్ సప్లై శాఖ నుంచి పదోన్నతిపై ఇక్కడ తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల, ప్రజల సహకారంతో మండల అభివద్ధికి, ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్

**ప్రజాశక్తి-గుడిపాల:** పేదవాడి ఆకలి తీర్చడమే అన్నా క్యాంటీన్ ముఖ్య ఉద్దేశ్యమని మండల మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం గుడిపాల మండలం మోగరాలపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కొత్తూరు గ్రామ వాస్తవ్యులు జి. ధనంజయ నాయుడు కుమారుడు వెంకటేష్ నాయుడు జన్మదిన సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, చీలపల్లిసర్పంచ్ అరుణ్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి హమాద్రి నాయుడు, చిట్టి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ఆనందం

**ప్రజాశక్తి-పాలసముద్రం:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర డిప్యూటీ సీఎం ఎక్సైజ్ శాఖ మంత్రి కె.నారాయణస్వామి తెలిపారు. శుక్రవారం నరసింహపురం గ్రామ సచివాల పరిధిలోని పివిఎన్ఆర్ పురం, మిద్దినతం, టీవీఎన్ ఆర్పురం, ఆదిఆంధ్రవాడ, నరసింహపురం, కోదండరామపురం, అలుపుల గుంట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి డిప్యూటీ సీఎం, మండల స్థాయి అధికారులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంచారం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గడపగడపలో గుర్తించిన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం గ్రామ సచివాల యానికి రూ.20 లక్షల చొప్పున మంజూరు చేసి భవనాలు నిర్మించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు అన్బలగం, వైస్ ఎంపీపీ సేకర యాదవ్, తులసి యాదవ్, రైతు భరోసా ఛైర్మన్ పోలయ్య, మాజీ మండల అధ్యక్షురాలు ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలందరికీ జనన ధ్రువీకరణ పత్రాలు అందాలి

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** జూన్ 30 నాటికి జిల్లాలో 0-5 సంవత్సరాల పిల్లలందరికీ జనన ధవీకరణ పత్రాలు అందేలా ఐ సి డి ఎస్, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మెడికల్ ఆఫీసర్లు తో ఎన్ సి డి సి డి సర్వే 0-5 మధ్య పిల్లల జనన ధవీకరణ పత్రాల మంజూరు మరియు ఆధార్ నమోదు, ఐసీడీఎస్ సిడిపిఓ లు సూపర్వైజర్లుకు సంబంధించి సంబంధిత అంశా లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో 0-5 సంవత్సరాల పిల్లలందరికీ జనన ధవీకరణ పత్రాలు అందించడం ముఖ్య ఉద్దేశం ఆ పిల్లలకు అందించే పథకాలను ట్రాకింగ్ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. జనన ధ్రువీకరణ పత్రాల మంజూరుకు సంబంధించి క్షేత్ర స్థాయిలో అంగ న్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎంలు సమన్వయంతో వారి పరిధిలో జనన ధవీకరణ పత్రాలు పొందని వారి వివరాలను సేకరించి సంబంధిత ప్రొఫార్మా లో అంద జేయా లన్నారు. అనంతరం జనన ధవీకరణ పత్రాలు మంజూరు కు సంబంధిత హాస్పిటల్స్ నుండి బర్త్ సర్టిఫికెట్లు తెప్పించే ఏర్పాట్లు చేయడం జరుగు తుందన్నారు. అనంతరం ఆధార్ నమోదుకు చర్యలు చేపడతామన్నారు.సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు వైద్య ఆరోగ్యశాఖ ఎన్ సి డి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యుల ఆరోగ్య స్థితిగతులు సంపూర్ణంగాతెలుసు కున్నా అనంతరం వాళ్లకు ఒక హెల్త్ ఐడి ని క్రియేట్ చేయడం ద్వారా ఆరోగ్య సమస్యలైనా డయాబెటిస్, హైపర్ టెన్షన్, అనీమియా తదితర ఆరోగ్య సమస్యలను గుర్తించేందుకుఅవకాశం ఉంటుందని ఈ సర్వే ని త్వరితగతి న పూర్తి చేసేందుకు మెడికల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ఈ ఆరోగ్య సమస్యల ఉన్న వారి పై డాక్టర్లు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.తాను క్షేత్రస్థాయిలో పర్యటన చేసిన సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడానికి గుర్తించానని, ఈ కేంద్రాల పరిసరాల ను శుభ్రంగా ఉంచేందుకు ఎంపీడీఓ లతో సమన్వయం చేసుకొని ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మొక్కల పెంపకానికి చర్యలు చేపడతామన్నారు.ఈ సమావేశంలో హార్టికల్చర్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, ఇన్చార్జి డిఎం హెచ్ ఓ రాజశేఖర్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ నాయక్, ఐసిడిఎస్ పిడి నాగ శైలజ మెడికల్ ఆఫీసర్లు, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

**ప్రజాశక్తి-గుడిపాల:** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి, రెండవ, మూడవ స్థానంలో నిలిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన నగదు ప్రోత్సాహకాలను మండల వ్యాప్తంగా విద్యార్థులకు అందజేశారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని చిత్తపార జడ్పీ ఉన్నత పాఠశాలలో మొదటి స్థానం సాధించిన రాధికకు రూ.3 వేల నగదుతోపాటు సర్టిఫికేట్, రెండవ స్థానం సాత్వికకు రూ.2 వేలు నగదు సర్టిఫికెట్, మూడవ స్థానం చాతుర్యకు రూ.1000 నగదుతో పాటు సర్టిఫికెట్‌ను పాఠశాల హెచ్ఎం రెడ్డి శేఖర్ రాజు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి పథకాలను ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రవి యాదవ్, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ రేవతి, సిఆర్‌పి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్‌గా కుమార్ రాజా

**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్‌గా కుమార్ రాజా శుక్రవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిలను కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పాల ఏకిరి కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ వలన ప్రతి ఒక్కరికీ లబ్ధి పొందే విధంగా చేస్తామని అన్నారు.

# చిరుధాన్యాలు పండించే రైతులకు అవగాహన కల్పించాలి

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** చిరుధాన్య పంటలు పండించేలా రైతులకు అవగాహన కలిగించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయం సమావేశపు హాల్ నందు జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్ర రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, పలమనేరు కుప్పం,మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్ వెంకట రెడ్డి యాదవ్,జిల్లా వ్యవసాయ అధికారి మురళి కష్ణలతో కలసి నిర్వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిరుధాన్య పంటలైన రాగి జొన్న సజ్జ ఉలవలు అలసందలు పెసులు వంటి పంటలను పండించేలా రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 4 వేల హెక్టార్లలో రాగి పండిస్తున్నారని, ఎక్కువ మంది రైతులు రాగి పంటను పండించే విదంగా ప్రోత్సహించవహాలని,రాగి పంట పండించే రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన రాగి పంటను ప్రభుత్వం ద్వారా సివిల్ సప్లై కార్పొరేషన్ కొనుగోలు చేయడం జరుగుతుందని,కేంద్ర ప్రభుత్వం రాగి కి మంచి ధర ఇస్తుందని తెలిపారు. డ్వామా ద్వారా ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులకు అవగాహన కలిగించాలన్నారు.ప్రస్తుతం జిల్లాలో మామిడి పంటకు మంచి గిట్టుబాటు ధర ఉందని, రైతులందరు ఒకేసారి మామిడి కోసే మార్కెట్ కు తీసుకెళ్లడంతో కొన్ని ఇబ్బందులు ఉంటాయని దీనిపై మామిడి రైతులకు అవగాహన కలిగించాలని సంబందితా అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి

ముఖ్యమంత్రి అయ్యిన తర్వాత వ్యవసాయాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. రైతులకు రైతు భరోసా,పీఎం కిసాన్ పథకం ద్వారా సంవత్సరానికి రూ.13,500 అందజేయడం తోపాటు పంటల బీమా, పంటలు నష్టపరిహారం, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు రాయితీపై రైతులకు అందజేయడం జరిగిందన్నారు, ప్రతిరోజు మామిడికాయల ధరలను డిస్ప్లే చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులు ఆదేశించారు. రైతులు చిరుధాన్య పంటల సాగు వైపు మొగ్గు చూపేలా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వివిధ రకాల ఉద్యాన పంటలు పండించడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునాని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరూ బాగుండాలన్న ఉద్దేశంతో సచివాలయ పరిధిలో నే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎరువులు విత్తనాలు పంపిణీ చేసేలా వ్యవసాయ అధికారులకు ఆదేశాలు ఇచ్చారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతిని తెలిపారు. వర్షాలు బాగా పడడం వల్ల వ్యవసాయానికి నీరు సమద్ధిగా ఉందని, సన్న చిన్నకారు రైతులకు జలకళ పథకం ద్వారా బోర్లు వేయించడం జరిగిందన్నారు. రైతులు ఏ కాలంలో ఏ పంటలు వేసుకోవాలన్న సలహాలు సూచనలు, ప్రకతి వ్యవసాయం, చిరు ధాన్యాలు పండించడం వల్ల రైతులకు అధిక ఆదాయం వస్తుందన్న విషయాలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కలిగించాలన్నారు. స్వయంగా వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి రైతులు పండించే పంటలను పరిశీలించడం, వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందజేయాల న్నారు. పలమనేరు కుప్పం మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మాట్లాడుతూ పడమటి ప్రాంతాలలో చిరుధాన్యాలు పండించే రైతులకు ప్రోత్సాహం అందించేలా వ్యవసాయ అధికారు కషి చేయాలన్నారు. టమోటా మార్కెట్లో దళారుల వ్యవస్థ ఉందని మార్కెట్ శాఖ అధికారులు పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా వ్యవ సాయ సలహా మండలి సభ్యులు మాట్లాడుతూ మామిడి కాయలు కొనుగోలు చేసే అన్ని ఫ్యాక్టరీలు ఒకే ధర ఇచ్చేలా అధికారులు ఆదేశాలు ఇవ్వాలన్నారు. గత సమావేశం లో సభ్యులు చెప్పిన సమస్యలను సంబందితా శాఖలదికారు వచ్చి పరిశీలించడం జరిగిందని తెలిపారు. గత సమావేశంలో సభ్యులు లేవలెత్తిన ప్రశ్నలకు సంబందితా వ్యవసాయ శాఖలు తీసుకున్న చర్యలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకష్ణ,ఉద్యాన శాఖ,విద్యుత్, మార్కెటింగ్,డ్వామా అధికారు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి శోభారాణి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్,ట్రాన్స్కో ఈఈ హరి,ఎపియం ఐ పి.పిడి రమణా రెడ్డి,డ్వామా పిడి గంగ భావాని, పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్ యజమానులు గోవర్ధన్ బాబి, ఇతర సంబంధిత అధికారులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు వెంకట రెడ్డి,శివ ప్రకాష్ రాజు,వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతి
స్వర్గీయ సి. అశ్వత్ గారు
మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా అందరి హృదయాలలో ప్రేమానురాగాలు నింపి మీరు భౌతికంగా మా నుండి దూరమైనా మీ మధురస్మృతులు మా మదిలో చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనసారా ప్రార్థిస్తూ...
నాన్న: చలపతి
అమ్మ: లక్ష్మమ్మ తమ్ముడు: సతీష్
అన్న: శంకర్ బాబాయ్: బాబు
మరియు కుటుంబ సభ్యులు
గుండ్లసాగరం (గ్రామం), (పంచాయితీ)
గుడుపల్లి (మం)

VANI VIDYASHRAM
English Medium High School
Palamaner
2023 SSC Results
Our School Toppers
Bushra Fathima 577/600
S Sumayya Fathima 576/600
G Jayanth Kumar 571/600
42 Out Of 47 Students Passed in SSC Exams
OUR STUDENTS OVERALL PERFORMANCE BASED ON TOTAL MARKS: Above 500 - 21, Above 400 - 14, Above 300 - 07, Above 200 - 05
OUR STUDENTS OVERALL PERFORMANCE BASED ON PERCENTAGE: Above 90 % - 11, Above 75 % - 15, Above 60 % - 14, Above 34 % - 07
SUBJECT WISE HIGHEST MARKS: Telugu - 99, Maths - 100, Hindi - 97, Science - 99, English - 98, Social - 99
ABOVE 90 MARKS IN SUBJECTS: Telugu - 18 Students, Maths - 07 Students, Hindi - 10 Students, Science - 16 Students, English - 21 Students, Social - 20 Students
Admissions open for 2023
Contact : P. M. Laksmi Prasad, B. Sc., B. Ed.,
Correspondent - 6301399230

2023 పదవ తరగతి ఫలితాలలో 50 % శాతము విద్యార్థులు 80 % పైగా మార్కులు సాధించిన విద్యాసంస్థ
Rainbow's English High School
(Recognised by the Govt of A.P)
Kanipakam Road, Near Bans Hotel Circle, Chittoor, A.P. Mobile : 9441643493, 7093428904.
w.w.w.rainbowsschool.in
Admissions are in Progress
Classes : Nursery to X
582/600 575/600 569/600
Your Dream Our Vison
Attractive / Marvellous Campus.
Highly Qualified and well Experienced faculty.
Activity and Project Based Teachings.
Abacus Classes for I to V and Vedic Maths for VI to X
Special Focus on Communication Skills.
Attention To Co-Curriculam Activities and Sports for all - Round Development of the Students.
Focus on Noble Character building.
Special Coaching towards IIT Foundation /Olympiads/ NTSE and for competitive exams.
Correspondent : M. Mohan Reddy M.SC., B.ED., M.Phil.

## కృష్ణమనాయుడు కుంట పనులు వేగవంతం చేయండి

### మేయర్ శిరీష

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

తిరుపతి చెన్నారెడ్డి కాలనీలో వున్న పురాతన కృష్ణమనాయుడు కుంట పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తిరుపతి నగర మేయర్ శిరీష తెలిపారు. శుక్రవారం కుంట పనులను పరిశీలించారు. మేయర్ శిరీష మాట్లాడుతూ చెన్నారెడ్డి కాలనీలోని పురాతన కుంట పూర్తి స్థాయిలో పాడైపోయి శిధిలావస్థకు చేరుకోవడంతో స్థానికుల విజ్ఞప్తి మేరకు పాత కట్టడాలను సంరక్షించుకోవాలనే దక్పథంతో ఈ కుంటను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. 98 లక్షల రూపాయల వ్యయంతో మొదటిదశ పనులు పూర్తి చేయడం జరిగిందని, రెండవదశ పనుల్లో కుంట చుట్టూ ప్రహరి గోడలు నిర్మించడం, కుంట లోపలి వైపు వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేయడం, పచ్చదనం పెంపొందించడం, లైటింగ్ పనులు చేపట్టడం, రెయిలింగ్ నిర్మించడం జరుగుతుందన్నారు. డివిజన్ కార్పొరేటర్ పునీత, డిఈ గోమతి, వై.యస్.ఆర్.సి.పి. నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

VIKAS Academy
a new concept High School, LKG to X Class
Ganganapalli Cross, Chittoor - 517 001
ADMISSIONS ARE IN PROGRESS
Contact correspondent : S. ABBAS
Cell : 9849798752
V. SAMU 573/600
H. SANIYA KOUSAR 568/600
M. INDRAJA 551/600

రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమి
ప్లే క్లాస్ నుండి 10వ తరగతి వరకు (ఇంగ్లీషు మీడియం)
ఆర్.టి.సి. బస్టాండు దగ్గర, పుంగనూరు
సెల్ : 9492004563
మీ పిల్లల భవిష్యత్తు.... మా బాధ్యత...
మీ అందరి సహకారంతో.....S.S.C ఫలితాలలో
10వ తరగతి ఫలితాలు 2022 -23
C. SAI DARSHAN 579/600
P. MOHAMMAD SHAHID 573/600
S. ENAS 571/600
పరీక్షకు హాజరైన వారు 28 మంది
500 కు పైగా మార్కులు సాధించిన వారు 14 మంది
C. Chandra Mohan
Correspondent

సాయి చరణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్
(భారతి విద్యామందిర్) L.K.G. To 10th Class
పఠాన్ వీధి, కందూరు గ్రామం, సోమల మండలం, చిత్తూరు జిల్లా.
Mandal 1st RANK 582/600
P. Muhammed Hafsa
2023 10వ తరగతి ఫలితాలలో మామీ పాఠశాలలు జిల్లాలోను మరియు మండలంలోను ఉన్నత స్థానంలో ఉంచిన మా విద్యార్థులు
దూర ప్రాంత విద్యార్థులకు వాహన సౌకర్యం కలదు.
పాఠశాల పునఃప్రారంభం: 12-06-2023
అడ్మిషన్లు జరుగుచున్నవి
షేక్ మహమ్మద్ అంజాద్ M.A.,B.Ed.,
సెల్ : 9642697831, 9701816439

B.K PRINCE SCHOOL
Center for Excellence
Surya Nagar, Kotha Indlu, Punganoor
IIT foundation Course
Coaching for Sainik School
Navodayam Coaching Center
Correspondent : S.K. SHAKEER ULLA
Contact : 9581432443
అడ్మిషన్లు జరుగుచున్నవి

SRI VISWAM PUBLIC SCHOOL
( Recog. by the Govt of A.P )
Gather to Learn
Sundararajapuram, Puttur Road, Near Heritage, Chittoor.
Cell : 9441572757, 9441775400.
gmail : sriviswamhsmittoor@gmail.com
2023 10th Results Surprising Accomplishments
S.VINEELA 584 TOP RANK
D.CHANDANA 573
546 531 525 520 517 514 491 490 484 478 477 477 474 462 453
ADMISSIONS OPEN 2023- 2024
Correspodent G.JAYACHANDRA REDDY M.Sc., B.Ed
Principal D.CHITTI BABU M.Sc., B.Ed